జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు అలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 96 | హైదరాబాద్, జనవరి 30 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఈ పద్దులోనైనా కరుణిస్తారా..?
## కేంద్ర బడ్జెట్‌పై అన్ని వర్గాల ఆశలు



**'మధ్యతరగతి కుటుంబం నుంచే నేనూ వచ్చా. వాళ్ల బాధలు, కష్టాలు నాకూ తెలుసు' ఇవీ..కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈమధ్య అన్న మాటలు. కానీ ప్రతిసారీ బడ్జెట్ ముందు ఆశపడటం, ఆ తర్వాత నిరాశలో మునిగిపోవడం కామన్ మ్యాన్‌కు చాలా కామనైపోయింది. ఉన్న ఐదేండ్లలో ఒక్కోసారి ఒక్కో రంగానికి ఏదో చేశామని చెప్పి చివరకు ప్రతిసారీ సామాన్యుడికి సున్నం రాయడం దశాబ్దాల నుంచి చూస్తూనే ఉన్నాం.ఇక ఈసారి సెక్షన్ 80సీ పరిధి పెంపు, పన్నుల సరళీకరణ, జీఎస్టీ మినహాయింపు, రాయితీలు,ప్రోత్సాహకాలు అంటూ పెద్ద లిస్టుతోనే ఉన్నారు ఉద్యోగులు, వ్యాపారస్తులు. మరి వీటిల్లోఎంతవరకు ఇచ్చే అవకాశం ఉన్నది?.. ఈసారి కేంద్ర బడ్జెట్ నుంచి దేశ ప్రజానీకం ఏం కోరుకుంటున్నదో చూద్దాం.**

ఎన్నికలకు వెళ్లే ముందు ఇదే పూర్తిస్థాయి తుది బడ్జెట్. అందుకే ఏం చేయాలన్నా ఈసారే అవకాశం ఉన్నది. అయితే ప్రస్తుతం ధరాఘాతం ప్రతి ఒక్కరినీ కుదేలు చేస్తోంది. ఉప్పు, పప్పు, బియ్యం, నూనెలు, కూరగాయలు, పండ్లు, వాహనాలు, ఇంధన ధరలు, గ్యాస్, ప్రయాణ ఛార్జీలు, ఎలక్ట్రిక్-ఎలక్ట్రానిక్ ఉపకరణాలు.. ఇలా చెప్పుకుంటూపోతే ఈ లిస్ట్ ఆగేదే కాదు. దీనికితోడు రుణాలపై వడ్డీరేట్లు భారీగా పెరిగిపోయాయి. దీంతో ఈఎంఐ భారం పెరిగి చిరుద్యోగి కూడా చిక్కుల్లోపడ్డాడు. మరోవైపు గోరు చుట్టుపై రోకలి పోటులా ఇప్పుడు మాంద్యం భయాలు వెంటాతున్నాయి. భారీగా ఉద్యోగాలూ పోతున్నాయి. ఇలాంటప్పుడు ఖచ్చితంగా ప్రజలు బడ్జెట్ నుంచి ఎంతోకొంత ఉపశమనాన్ని ఆశిస్తారు. మరి తానూ మధ్యతరగతి కుటుంబం నుంచే వచ్చానని చెప్పుకుంటున్న నిర్మలా సీతారామన్ ఈసారి ఏం చేస్తారో చూడాలి.

**సెక్షన్ 80సీ**

ఇదో బ్రహ్మపదార్థం. సామాన్యుడికి ఎప్పటికీ కొరుకుడుపడని ఓ రాకెట్ సైన్స్. ఈపీఎఫ్, ఎన్పీఎస్, హౌసింగ్ లోన్ అసలు, వడ్డీలతోపాటు, ఈఎల్ఎస్ఎస్, మెడికల్ ఇన్సూరెన్స్, ట్యూషన్ ఫీజులు.. ఇలా ఎన్నో లింకు లు, సబ్ లింకులతో తామరతంపరగా ఉం టుంది ఈ సెక్షన్.

(మిగతా 2లో..)

# బిసి ముఖ్యమంత్రి పూలే అంబేద్కర్ రాజ్యధికార సమితి లక్ష్యం
## నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివభాగ్యారావు



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యాకులైన బిసి లకు చెందిన వారినే ముఖ్యమంత్రి చేయడం లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివభాగ్యారావు పార్స్ ముఖ్య ఆశయాలైన బీసీ కులాలను కలుపుకుంటూ బీసీ అభ్యర్థిని సీఎం



చేయడం,మహిళలను చైతన్యపరుస్తూ వారి పాత్రను బలోపేతం చేయాలని వారికి 50 శాతం కంపల్సరీ రిజర్వేషన్ ఇవ్వడం,జనాభా ప్రాతిపదికన ప్రతి కులానికి రిజర్వేషన్ కి బదులుగా రిప్రజెంటేషన్ ఇవ్వడం (మీరు ఎంతో మీకు అంత మేమెంతో ఎంతో మాకు అంత),ఎస్ సి, ఎస్ టి, ముస్లిం , క్రిస్టియన్ మైనారిటీ వారికి ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించడం, 5 లక్షలు జనాభా ఉన్న ప్రతి కులం నుండి ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ఉండాలి అని అలాంటి కులాలని ప్రత్యేకంగా గుర్తించడం వారికి న్యాయం చేయడం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్య ఆశయమైన కుల రహిత సమాజం కొరకు కులాంతర వివాహాలు ప్రోత్సహించడం, కులాంతర వివాహం చేసుకున్న వారికి సమతా కులం అనే ప్రతిపాదనను సమర్థిస్తూ వారి పిల్లలకు అన్ని విధాలా ప్రోత్సాహాలు కల్పించడం,ఎస్సీలకు మతపరమైన స్వేచ్ఛపై మద్దతురిజర్వేషన్ వలన ఎక్కువగా బాధపడుతున్న ఓసి/ఎఫ్ సి లను ఏ బి సి డి లు గా విభజించడం,ఆంధ్రప్రదేశ్ జనాభాలో 15శాతం ఉన్న కాపులకు 15శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బహుజనులకు రాజ్యాధికారం వస్తే ఉచిత విద్య , వైద్యం అందించడం నిరుద్యోగ సమస్య లేకుండా చేయడం,మండల్ కమిషన్ ,సచార్ కమిటీ మరియు సబ్ ప్లాన్ ఫండ్స్ ను ప్రక్కదారి పట్టకుండా అవినీతికి ఆస్కారం లేకుండా ఇంప్లిమెంట్ చేయడం వంటి అనేక పలు ప్రజోపకారమైన పనులు చేస్తూ సమాజ స్థాపన కోసం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పనిచేస్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేయడం,10 లక్షల సంతకాల సేకరణచట్టసభలలో సమ న్యాయం,స్త్రీలకు సమ న్యాయం ఇలా అనేక విషయాలపై పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్లు నమ్మి అప్పారావు యాదవ్ , కె రవి కుమార్,డాక్టర్. పి పరమశివం, రామదాసు, ఏ బలరాం,ఎన్ సంధ్య, ఎం పిచ్చయ్య ,కె ప్రసాదరావు,డీ కే వి ప్రకాష్ మరియు పార్స్ సభులు తదితరులు పాల్గొన్నారు.

## 2022లో తెలంగాణ వైద్యారోగ్య శాఖ
# గణనీయ ప్రగతి

**వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**
**ఆరోగ్య రంగంలో దేశానికే ఆదర్శం**
**వైద్యారోగ్యశాఖ రాష్ట్ర వార్షిక నివేదిక విడుదల**



హైదరాబాద్, జనవరి 29 : రాష్ట్ర వైద్యారోగ్య శాఖ చరిత్రలో 2022 సంవత్సరం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో గత ఏడాది అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. వైద్యారోగ్య, కుటుంబసంక్షేమ శాఖ 2022లో సాధించిన ప్రగతిని వివరిస్తూ రూపొందించిన 'వార్షిక ఆరోగ్య నివేదిక-2022'ను ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా 'హెల్త్ ఫర్ ఎవ్రీ ఏజ్.. హెల్త్ ఎట్ ఎవ్రీ స్టేజ్' అనే నినాదంతో అన్ని వయసులవారికి ఉత్తమ వైద్యసేవలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. వార్షిక నివేదికలు తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం మాత్రమే కాదని, తమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకొని మరింత మెరుగు పరుచుకోవడానికి ఉపయోగపడతాయని చెప్పారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో ఆశ కార్యకర్తలు మొదలు హెల్త్ సెక్రెటరీ వరకు సమిష్టిగా పనిచేసి మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆరోగ్యశాఖకు రూ.11,440 కోట్లు కేటాయించారని, దీంతో ప్రజలకు మరింత మెరుగైన వసతులు కల్పించే అవకాశం కలిగిందని వివరించారు.

**వినూత్న పథకాలు, కార్యక్రమాలు**

2022లో అనేక వినూత్న కార్యక్రమాలు ప్రారంభించామని, పథకాలు అమలు చేశామని హరీశ్‌రావు పేర్కొన్నారు. రోగులకు పోషకాహారం అందించేందుకు డైట్ చార్జీలను రెట్టింపు చేయడంతోపాటు వారి సహాయకుల కోసం రూ.5కే భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేస్తూనే.. వాటి నిర్వహణ కోసం ఎక్విప్‌మెంట్ మేనేజ్‌మెంట్ పాలసీని అమల్లోకి తెచ్చామని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు 2022లో వరంగల్ హెల్త్ సిటీతోపాటు

(మిగతా 2లో..)

# జయహో భారత్..
## అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ కైవసం



మన అమ్మాయిలు అదరగొట్టారు. ఐసీసీ తొలిసారి నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో అద్వితీయ ప్రదర్శనతో చాంపియన్స్‌గా నిలిచారు. టోర్నీ ఆసాంతం రాణించిన యంగ్ ఇండియా.. ఫైనల్లో ఇంగ్లండ్‌పై జయకేతనం ఎగరవేసింది. అమ్మాయిల ఘనతను సామాన్యుడి నుంచి దేశ ప్రథమ పౌరుడి వరకు వేనోళ్ల కొనియాడగా.. బీసీసీఐ అక్షరాల ఐదు కోట్ల నజరానా ప్రకటించింది. పోచెఫ్‌స్ట్రూమ్: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన భారత అమ్మాయిలు.. తొలిసారి నిర్వహించిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్నారు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన యంగ్ ఇండియా ఆదివారం జరిగిన ఫైనల్లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై ఘనవిజయం సాధించింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 17.1 ఓవర్లలో 68 పరుగులకు ఆలౌటైంది. రియానా మెక్‌డొనాల్డ్ (19) టాప్ స్కోరర్ కాగా.. భారత బౌలర్లలో టిటాస్ సధు, అర్చనా దేవి, పార్శవి చోప్రా తలా రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో యంగ్ ఇండియా 14 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 69 పరుగులు చేసింది. తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష (24), సౌమ్య తివారి (24), కెప్టెన్ షఫాలీ వర్మ (15) రాణించారు. టిటాస్ సధుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ గ్రేస్ స్క్రీవెన్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి. మహిళల విభాగంలో ఇప్పటి వరకు భారత జట్టు ఒక్క ఐసీసీ టోర్నీ కూడా గెలువలేకపోగా.. ఇప్పుడు బాలికలు ఆ లోటు తీర్చారు.

సూపర్ త్రిష..

అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ గెలువడంలో తెలంగాణ బిడ్డ గొంగిడి త్రిష కీలక పాత్ర పోషించిందని సాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. తొలిసారి నిర్వహించిన ఈ టోర్నీలో భారత్ చాంపియన్‌గా అవతరించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

# అమెరికాలో అంతర్జాతీయ సమావేశాలు..
**కీలకోపన్యాసం చేయాలని మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం**



ప్రపంచ పర్యావరణ, జలవనరుల సమావేశాల్లో కీలకోపన్యాసం చేయాలని మంత్రి కే.తారకరామారావును అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ నేతృత్వంలోని పర్యావరణ-నీటి వనరుల సంస్థ ఆహ్వానించింది. అమెరికా హెండర్సన్ లో మే 21 -25 తేదీల మధ్య ఈ సమావేశాలు జరుగుతాయి. సరిగ్గా ఆరేళ్ల క్రితం (2017 మే 22న) అమెరికాలోని శాక్రమెంటోలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. అప్పుడు ముఖ్యోపన్యాసం చేసిన కేటీఆర్, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి

(మిగతా 2లో..)




# 2022లో తెలంగాణ వైద్యారోగ్య శాఖ గణనీయ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నలుమూలల నాలుగు టిమ్స్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. నిమ్స్ విస్తరణతో కలుపుకొని 8,200 సూపర్ స్పెషాలిటీ పడకలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఇది దేశ చరిత్రలోనే ఒక మైలురాయి అని అభివర్ణించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణుల కోసం న్యూట్రిషన్ కిట్ పథకం, టిఫా స్కానింగ్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ఓవైపు రోగులకు ఉత్తమ చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని నియమిస్తూనే.. మరోవైపు బీపీ, షుగర్ వంటి నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తించేందుకు స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రోగులకు ఉచితంగా మందులను ఎన్సీడీ కిట్ రూపంలో అందిస్తున్నామని గుర్తుచేశారు. 2022లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక అవార్డులు ఇచ్చిందని, వీటిని చూసి పొంగిపోవడం లేదని, బాధ్యతగా భావించి మరింత మెరుగ్గా పనిచేయడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 2023లో మరిన్ని మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు లక్ష్యాలను నిర్దేశించుకొన్నామని తెలిపారు. ఈ సంవత్సరం సూపర్ స్పెషాలిటీ దవాఖానల నిర్మాణం పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని భావిస్తున్నట్టు చెప్పారు. ఈఎన్టీ, సరోజినీ దేవి కంటి దవాఖానల్లో మరిన్ని సదుపాయాలు కల్పించి పటిష్ఠం చేస్తామని తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ సహాయంతో ఆహార కల్తీపై మరింత దృష్టి పెడతామని పేర్కొన్నారు. ఈ ఏడాది 9 మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ ప్రగతి సాధించడంలో కీలక పాత్ర పోషించిన వైద్య సిబ్బందికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డీపీహెచ్ శ్రీనివాసరావు, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఎంవో ఓఎస్డీ గంగాధర్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో విశాలాచ్చి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ ప్రీతి మీనా, ఉస్మానియా, గాంధీ దవాఖానల సూపరింటెండెంట్లు నాగేందర్, రాజారావు, నిమ్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ బీరప్ప పాల్గొన్నారు.

**చార్జిషీట్ కాదు.. ప్రగతి నివేదిక ఇవ్వండి**

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభు త్వం అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు పనిగట్టుకొని విమర్శించడం హాస్యాస్పదంగా ఉన్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆరోగ్యశాఖపై 'చార్జిషీట్' పేరుతో హడావిడి చేయడంపై మండిపడ్డారు. నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో తెలంగాణ దేశంలోనే 3వ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్ 16, ఛత్తీస్‌గఢ్ 10, హిమాచల్ ఏడో స్థానంలో ఉన్నాయని.. ఆ రాష్ట్రాలపై చార్జిషీట్ వేయాలని కాంగ్రెస్ నేతలకు చురకలంటించారు. డబుల్ ఇంజిన్ అని చెప్పుకొనే బీజేపీ పాలిత రాష్ట్రాలు హెల్త్ ఇండెక్స్‌లో అట్టడుగున ఉన్నాయని ఎద్దేవాచేశారు. ఈ నివేదిక తమకు భగవద్గీతతో సమానమని.. దీని ఆధారంగా వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని హరీశ్‌రావు ధీమా వ్యక్తంచేశారు.

# అమెరికాలో అంతర్జాతీయ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

పలు సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కార్యక్రమాలను వివరించారు. ఈ భారీ నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు నిర్దేశించిన సాహసోపేతమైన, ప్రతిష్టాత్మక లక్ష్యాలను ఆ సమావేశంలో మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు.

అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ పర్యావరణ-నీటి వనరుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బ్రియాన్ పార్సన్స్ తో పాటు అధ్యక్షుడిగా ఎన్నికైన షిర్లీ క్లార్క్ నాయకత్వంలో ఓ ప్రతినిధి బృందం ఈ మధ్య కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించింది. ప్రాజెక్టు పరిధి, సామర్థ్యంతో పాటు నిర్మాణంలో చూపించిన అద్భుతమైన వేగానికి ఆ బృందం ఆశ్చర్యపోయింది. ఇంతేకాదు ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలుపెట్టిన పలు నీటి పారుదల ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రంలో కలిగిన సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని ప్రశంసించింది. మంత్రి కేటీఆర్‌ను కలిసిన బృందం, ఒక బృహత్ సంకల్పాన్ని అతి తక్కువ సమయంలోనే వాస్తవంగా మార్చినందుకు అభినందనలు తెలియచేశారు. ఈ మెగా ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన విధానాలతో పాటు సస్యశ్యామల మాగాణంగా తెలంగాణ మారిన క్రమాన్ని సమావేశాల్లో వివరించాలని మంత్రి కేటీఆర్‌కు పంపిన ఆహ్వాన లేఖలో అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ పర్యావరణ నీటి వనరుల సంస్థ కోరింది. 177 దేశాలకు చెందిన 150,000 కంటే ఎక్కువ మంది సివిల్ ఇంజనీర్లు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ లో సభ్యులుగా ఉన్నారు. 1852లో స్థాపించబడిన ఈ సంస్థ అమెరికాలోనే పురాతన ఇంజనీరింగ్ సొసైటీ. భవిష్యత్ తరాల కోసం పర్యావరణ సమస్యల పరిష్కారంతో పాటు నీటి వనరుల సంరక్షణపై ఈ సొసైటీ పనిచేస్తుంది.

## కేసీఆర్ హౌస్ ప్రారంభానికి సిద్ధం : మంత్రి గంగుల



రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 31న ప్రారంభించనున్న కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ రావు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కర్ణన్, అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్, గరిమా అగర్వాల్ పాల్గొన్నారు.

# ఈ పద్దులోనైనా కరుణిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

పైన చెప్పిన వాటిల్లో ఏటా రూ.1.5 లక్షల వరకు మన ట్యాక్సబుల్ ఆదాయం నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ లెక్కన వివిధ శ్లాబుల్లో ఉన్నవారికి కనిష్ఠంగా రూ.15 వేల నుంచి గరిష్ఠంగా రూ.45 వేలదాకా లబ్ధి చేకూరుతుంది. అయితే ఇది ఎప్పటిదో పాత విధానం కావడంతో దీన్ని మార్పులు చేర్పులు చేయడానికి గత బడ్జెట్లో ఒక విధానం తీసుకువచ్చారు. దీని కింద గరిష్ఠంగా రూ.5 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం ఉండదు. ఆ పైన ఆదాయం ఉంటే మాత్రం పన్ను చెల్లించాలి. కానీ గరిష్ఠ ఆదాయం శ్లాబుల్లో ఉన్నవాళ్లకు పాత విధానంలోనే కాస్త ఆదా అవుతుంది.

**మినహాయింపుల్ని పెంచాలి**

సెక్షన్ 80సీ కింద ఉన్న రూ.1.5 లక్షల పన్ను మినహాయింపును కనీసం రెట్టింపు చేయాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తున్నది. ఏడేండ్ల క్రితం దీన్ని రూ.50 వేల నుంచి రూ.1.5 లక్షలకు పెంచారు. అప్పట్నుంచి ఎలాంటి మార్పూ చేయలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దీన్ని రూ.3 లక్షలకైనా పెంచాలని వేతన జీవులు కోరుతున్నారు. అలాగే మాంద్యం కారణంగా అంతటా ఉద్యోగుల తొలగింపులు జరుగుతున్నాయి. దీంతో బాధితులకు ఏదైనా మెయింటెనెన్స్ కోసం కొద్దిమొత్తాన్ని ఇవ్వాలనే ప్రతిపాదన కూడా వస్తున్నది.

**సెక్షన్ల సరళీకరణ అవసరం**

ఇప్పుడున్న పన్ను విధానాన్ని సరళతరం చేయాలన్న డిమాండ్ కూడా ఉన్నది. సెక్షన్ 80సీలోనే 80సీసీసీ, 80సీసీసీ(1), 80సీసీసీ(1బి), 80సీసీసీ(2), 80డీలతోపాటు రకరకాల ఆప్షన్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. ఎల్ఐసీ, పోస్టాఫీస్ బాండ్లు, ఈఎల్ఎస్ఎస్, విరాళాలు, సుకన్య సమృద్ధి, నేషనల్ పెన్షన్ స్కీమ్.. ఇలా ఎన్నో ఉన్నాయి. హౌజింగ్ లోన్ అసలు, వడ్డీలను కూడా అధిక శాతం మంది పెట్టుబడి సాధనాలుగా వాడుకుంటారు. అయితే వీటిల్లో సులువైన పన్ను విధానం కావాలనే ప్రతిపాదన ఎప్పట్నుంచో ఉన్నది. ట్యాక్స్ ఫైలింగ్ సమయంలో కూడా గందరగోళం లేకుండా సులువైన పద్ధతులు ఉండాలని కోరుతున్నారు. ఆదాయ పన్ను శాఖ వెబ్‌సైట్ రూపకల్పన, నిర్వహణ, ఫైలింగ్ విషయంలో గత ఏడాది పన్ను చెల్లింపుదారులు పడిన పాట్లు చూస్తేనే అర్థమవుతుంది ప్రభుత్వానికి ఈ అంశంలో ఎంతటి స్పష్టత ఉందో అని.

**ఫీజులు, ఆరోగ్య బీమాలపై..**

సెక్షన్ 80సీ కాకుండా ప్రతీ పన్ను చెల్లింపుదారుడు గరిష్ఠంగా తమ ఇద్దరు పిల్లలకు స్కూల్ ట్యూషన్ ఫీజుల కింద కొద్దిగా మినహాయింపును పొందవచ్చు. అయితే ఒక విద్యార్థికి నెలకు రూ.100 చొప్పున ఏడాదికి రూ.1,200లే. ఇద్దరు పిల్లలకూ కలిపి ఇది రూ.2,400 అవుతుంది. ఇక హాస్టల్ ఫీజు కింద నెలకు రూ.300 వరకూ ఒక్కో విద్యార్థికి మినహాయింపు పొందవచ్చు. దీంతో ఇద్దరిపైనా మరో రూ.7,200ల మేర పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇలా మొత్తం రూ.9,600 మినహాయించుకోవచ్చు. కానీ ఈ ఫీజులు 20-25 ఏండ్ల కిందట కూడా ఎక్కడా ఉండకపోవచ్చు. ఏడాదికి కనీసం 10 శాతం చొప్పున పెరుగుతున్న ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్లేషన్ కాలంలో ఈ మినహాయింపులు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. కాబట్టి ఈ మినహాయింపులను పెంచాలని అంతా కోరుతున్నారు. ఈ పద్దులోనైనా కరుణిస్తారా!

ఇక కరోనా తర్వాత వైద్య ఖర్చులు ఆకాశాన్నంటుతున్నాయి. చిన్నచిన్న టెస్టులకు కూడా వేలకువేలు ఖర్చవుతున్న రోజులివి. అయితే కుటుంబం కోసం తీసుకునే హెల్త్ ఇన్సూరెన్స్‌కు గరిష్ఠంగా రూ.25 వేల వరకే డిడక్షన్ ఉన్నది. ప్రివెంటివ్ హెల్త్ చెకప్ కింద రూ.5 వేలు, సొంతంగా దవాఖాన వైద్య ఖర్చులకు రూ.20 వేల వరకూ మాత్రమే మినహాయింపు ఉన్నది. దీంతో వీటిని రెట్టింపు చేయాలని కోరుతున్నారు.

**- నాగేంద్ర సాయి కుందవరం**

**క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ మారుస్తారా?**

ప్రస్తుతం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ విషయంలో చాలా గందరగోళం నెలకొన్నది. ఇండ్లు, స్థలాలు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్, అన్‌లిస్టెడ్ షేర్లు, బాండ్లు.. ఇలా అనేకం ఉన్నాయి. నిజానికి ఇప్పుడు స్టాక్ మార్కెట్‌పై జనాల్లో ఆసక్తి కూడా ఎక్కువే. ఈ సమయంలో లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ విషయంలో కేంద్రం కొద్దిగా చొరవ తీసుకుని సరళతరం చేయాల్సిన అవసరం ఉన్నది. ఇప్పుడు స్టాక్స్ విషయంలో లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ కోసం ఉన్న ఏడాది కాలపరిమితిని మరింతగా పెంచుతారనే భయం ఉన్నది. ఇదే జరిగితే స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడే ప్రమాదాన్ని కొట్టిపారేయలేం.

**సొంతింటి కల తీరుస్తారా?**

ప్రధాని ఆవాస్ యోజన వంటి పథకాలున్నా.. సామాన్యులు, మధ్యతరగతి జనాలకు మాత్రం అవన్నీ ఎప్పటికీ అందని ద్రాక్షే. ఇక గృహ రుణాలపై వడ్డీరేట్లు అంతకంతకూ పెరుగుతూపోతున్నాయి. కరోనా నుంచి తేరుకునేలోపే స్థిరాస్తుల రేట్లు ఆకాశాన్నంటాయి. ఈ పరిస్థితుల్లో సొంతింటి కల సాకారం కష్టతరమైపోయింది. దీంతో ఈ బడ్జెట్‌లోనైనా కేంద్రం తమ కోసం ప్రోత్సాహకాలు ప్రకటించి తీరాల్సిందేనన్న డిమాండ్ ఈ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నది. వడ్డీ రీయింబర్స్‌మెంట్‌తో రాయితీలను పెంచాల్సి ఉన్నది. ప్రస్తుతం అసలు రుణంపై గరిష్ఠంగా రూ.2 లక్షలు, వడ్డీపై రూ.1.5 లక్షలకు మినహాయింపునిస్తున్నారు. వీటిని రెట్టింపు చేస్తేనే సామాన్యులకు ప్రయోజనం ఉన్నది. అలాగే సిమెంట్, స్టీల్‌సహా ఇతర బిల్డింగ్ మెటీరియల్స్‌పై జీఎస్టీని తగ్గించాలన్న ఆకాంక్ష కూడా వ్యక్తమవుతున్నది.

## మహిళా సాధికారతే లక్ష్యం : మంత్రి ఎర్రబెల్లి



తొర్రూరు : మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో రాష్ట్రంలో మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో మూడు వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ రోజు తొర్రూరులో తొర్రూరు మండలం, తొర్రూరు మున్సిపాలిటీ, పెద్ద వంగర మండలాల మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులను మంత్రి ప్రారంభించారు. శిక్షణ పొందే మహిళలు, స్థానిక నేతలు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ వచ్చాక మహిళలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు, వచ్చిన తర్వాత పరిస్థితులను మహిళలు బేరీజు వేసుకోవాలన్నారు. నేను 40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి 7 సార్లు గెలిచాను, చాలా మంది సీఎంలను, పార్టీలను చూసాను, కానీ సీఎం కేసీఆర్ లా అభివృద్ధిని ఎవరూ చేయలేదన్నారు. నేను ఎమ్మెల్యే అయినప్పుడు నా నియోజక వర్గంలో, రాష్ట్రంలోని అక్కా, చెల్లెళ్ళు కుండలు పట్టుకుని నీళ్ళ కోసం నిలబడే వారు.. నీళ్లకు బోరింగ్ వేస్తే చాలు అనేవాళ్లు.. నా ఎమ్మెల్యే నిధులు అన్ని బోరింగ్ లకే పోయేవన్నారు. కానీ కేసిఆర్ 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మిషన్ భగీరథ తెచ్చి ఇంటింటికీ నల్లాల ద్వారా మంచి నీరు ఇస్తున్నారు అన్నారు. ఈ మిషన్ భగీరథ శాఖ కూడా సీఎం నాకే ఇచ్చింద్రు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు మాత్రమే కాదు, డ్వాక్రా మహిళలను అభివృద్ధి చేసే శాఖను కూడా నాకే ఇచ్చారన్నారు. తెలంగాణ రాక ముందు మహిళలకు 4 వేల కోట్ల రూపాయల రుణాలు వచ్చేవి, ఇపుడు 18వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నాం అన్నారు. అభయ హస్తం కింద డబ్బులు కట్టిన వారికి మిత్తితో కలిపి వాపస్ ఇస్తున్నాం. డబ్బులు కట్టిన వారికి 2వేల పెన్షన్ కూడా ఇస్తామన్నారు. హాస్టళ్ళలో బట్టలు కుట్టే పని వేరే వారికి ఇస్తున్నామని, మన మహిళలకు శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు ఇస్తామన్నారు. సంగెం మండలంలో టెక్స్ టైల్ పార్క్ కు 10 వేల మంది అవసరం అన్నారు. కొడకండ్లలో కూడా మినీ టెక్స్ టైల్ పార్క్ వస్తుందని, వీటి వల్ల మహిళలకు ఉపాధి, ఉద్యోగం లభిస్తుందన్నారు. 3 నెలల తరవాత మరొక బ్యాచ్ మొదలు పెడుతామని, ఇది కంటిన్యూ గా జరిగే శిక్షణ కార్యక్రమం అన్నారు. జనగామలో మామిడి పండ్లు, సీతాఫలాలు, ఖమ్మం, మహబూబాబాద్ లో మహిళలు మిర్చి వ్యాపారం చేస్తున్నారు. మంచి లాభాలు వస్తున్నాయి మహిళలు వ్యాపార వేత్తలు కావాలన్నారు. పెన్షన్లు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా 2000 రూపాయాలు ఇవ్వడం లేదు. కోడళ్ళు అత్తకు 2000 వస్తె వారిని బాగా చూసుకుంటున్నారు. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడాలేవు అన్నారు. త్వరలోనే ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్‌ను అందించే కార్యక్రమాన్ని అమలు చేయనున్నామని, లక్షా 25 వేల ఖర్చులో భారీ సబ్సిడీ ఉంది. కేంద్రం ప్రతి రైతు విద్యుత్ కనెక్షన్లను మీటర్లు పెట్టాలని చూస్తున్నది, సీఎం కెసిఆర్ అడ్డుకుంటున్నారు.

## క్రీడలకు సంపూర్ణ సహకారం : ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్ చెరు : క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మైత్రి మైదానంలో ఏడాది పొడవునా వివిధ క్రీడా అంశాలలో పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. మనిషి జీవితంలో చదువు, సంపాదనతో పాటు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం ఎంతో ప్రాముఖ్యమన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచితే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. రెండు రోజులపాటు జరగనున్న టోర్నమెంట్లో 32 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సర్కిల్ ఇన్ స్పెక్టర్ బీసన్న, జాతీయ వాలీబాల్ అంపైర్లు అమర్, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, ముస్తఫా, నిర్వాహకులు యంజాల్ సాయి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డిఫాల్టర్ గా మారుతున్న రైతులు

హైదరాబాద్, జనవరి 29:రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రైతుబంధు సొమ్మును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో వేస్తుంటే, ఆ మొత్తాన్ని కొన్ని బ్యాంకులు అప్పుల కింద జమ చేసుకుంటున్నాయి. రుణాలు రెన్యువల్ కాని వారు డిఫాల్టర్లుగా మారిపోతున్నారు. కొన్ని బ్యాంకులు అప్పులు పెరిగిపోయాయని పేర్కొంటూ కొత్త రుణాలు ఇవ్వడం లేదు. దీంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు. రైతుల లక్షలోపు రుణాలు మాఫీ చేయాల్సి ఉండగా, 2021?22 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల నుంచి 50 వేల వరకున్న రుణాలు మాఫీ చేస్తామని ప్రభు త్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. కాగా రూ.37 వేల వరకు రుణాలు మాఫీ చేసింది. ఆ తర్వాత రూ.38 వేల వరకున్న రుణాలతో ఒక బిల్లు, రూ.38 వేల నుంచి రూ. 39 వేల వరకున్న రుణాలతో మరో బిల్లును వ్యవసాయ శాఖ తయారు చేసి ఆర్థిక శాఖకు పంపించింది. అయితే రుణమాఫీకి నిధులు సర్దుబాటు చేయకపోవటంతో సొమ్ము మంజూరు కాలేదని వ్యవసాయ వర్గాలు తెలిపాయి. రుణమాఫీని ప్రభుత్వం విడతల వారీగా చేస్తోంది. ఈ విధంగా లక్షలోపు రుణమాఫీలో కేవలం రూ.37 వేల వరకు రుణాలను మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిన నేపథ్యంలో మిగతా వారికి రెన్యువల్ సమస్య వచ్చింది. రుణాలు రెన్యువల్ చేసుకోకపోతే డిఫాల్టర్లుగా మారుతారు. అయితే కొన్నిచోట్ల బ్యాంకులు ప్రభుత్వ సూచనను పట్టించుకోకుండా రైతుబంధు సొమ్మును రుణమాఫీ కింద జమ చేసుకుంటున్నాయి. దీంతో కొందరి రుణాలు రెన్యువల్ అవుతున్నా, అధిక సంఖ్యలో రైతులు రెన్యువల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులు తొలుత బకాయిలు చెల్లించాలని, తర్వాత రుణమాఫీ సొమ్మును వారి ఖాతాలో వేస్తామని సూచించింది. కొందరు రైతులు అలా చెల్లించగా, కొందరు రైతులు మాత్రం డబ్బులు లేకపోవడంతో బ్యాంకులకు చెల్లించలేకపోయారు. దీంతో లక్షలాది మంది రైతులు డిఫాల్టర్లుగా మారినట్లు అంచనా. రుణమాఫీకి అర్హులైన రైతుల సొమ్మును ఇస్తామని, వారిని ఎవరినీ డిఫాల్టర్లుగా ప్రకటించవద్దని వ్యవసాయశాఖ బ్యాంకులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఈసారి బడ్జెట్లో అయినా రుణమాఫీకి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సొమ్ము కేటాయించి విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మొత్తంగా 36.66 లక్షల మంది రైతులకు చెందిన రూ.19,198.38 కోట్ల రుణాలను మాఫీ చేయాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు రుణమాఫీ కోసం రూ.20,164.20 కోట్లు కేటాయించినా, అందులో రూ.1,171.38 కోట్లు మాత్రమే విడుదల చేసింది. వాటితో 5.66 లక్షల మంది రైతుల రుణాలను మాఫీ చేయగా, మరో 31 లక్షల మంది ఎదురుచూపులు చూస్తున్నారు. 2020లో రూ.25 వేలలోపు రుణాల కోసం రూ. 408.38 కోట్లు రుణమాఫీకి బదిలీ చేసింది. 2021 ఆగస్టులో రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇందుకోసం రూ.1,790 కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.25 వేల నుంచి రూ.37 వేల లోపు రైతులకు చెందిన రూ.763 కోట్ల రుణాలను మాత్రమే మాఫీ చేసింది. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

# త్వరలో నిరుద్యోగ భృతి

హైదరాబాద్, జనవరి 29 :పొలిటికల్ స్కెచ్ వేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట. ఆయన ప్లాన్ చేస్తే పక్కాగా ఉంటుందని, ఆయన మనసులో ఏముందో ఆయన నీడ కూడా పసిగట్ట లేదనే టాక్ పొలిటికల్ సర్కిల్స్‌లో ఉంది. అలాంటి కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అనూహ్యంగా ఆలోచనలో పడిపోయినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాను ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, అప్పులు తీసుకుంటే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు గడవని పరిస్థితిలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నిర్ణయాలు కేసీఆర్‌కు ఏడారిలో ఓయసిస్సులా మారిందనే చర్చ జరుగుతోంది.ఎన్నికల హామీల విషయంలో సీఎం కేసీఆర్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇచ్చిన ఏ హామీ సంపూర్ణంగా నెరవేర్చలేదనేది ప్రతిపక్షాల ప్రధాన విమర్శ. మొదటి దఫా అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు అటకెక్కాయని ప్రతిపక్షాలు టార్గెట్ చేస్తున్నాయి. ఇక రెండోసారి అధికారం కోసం నిరుద్యోగ భృతి, ఖాళీ స్థలాలున్న వారి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం వంటి హామీలు ఇచ్చినా ఇప్పటి వరకు నెరవేర్చలేదు. హుజురాబాద్ ఉప ఎన్నికలకు ముందు తీసుకువచ్చిన దళిత బంధు అమలు ప్రభుత్వానికి ఓ సవాలుగా మారింది. దీంతో కేసీఆర్ హామీలు అన్ని మాటలకే పరిమితం అనే విషయాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని ప్రణాళికలు వేసుకుంటున్నాయి. ఇలాంటి తరుణంలో ఛత్తీస్ గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం రిపబ్లిక్ డే సందర్భంగా తీసుకున్న నిర్ణయం కేసీఆర్‌కు కలిసి వచ్చేలా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఛత్తీస్ గఢ్‌లోని కాంగ్రెస్ పార్టీ కూడా కేసీఆర్ ఇచ్చినట్టుగానే గత ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇన్నాళ్లు ఆ విషయాన్ని పట్టించుకోని భూపేష్ సర్కార్ ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయన్న తరుణంలో అనూహ్యంగా ఈ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలో నిరుద్యోగ భృతి ఇస్తామని ఆ రాష్ట్ర సీఎం వెల్లడించారు. నెలకు ఎంత మొత్తం ఇస్తామనేది చెప్పకుండానే తాము ఇచ్చిన హామీని నెరవేర్చబోతున్నామని కుండబద్దలు కొట్టేశారు. అయితే ఛత్తీస్ గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని ఇప్పుడు కేసీఆర్ ఫాలో అవ్వబోతున్నారా అనేది చర్చగా మారింది. ఈ ఏడాది కేసీఆర్‌కు అగ్నిపరీక్షగా మారింది.ఓ వైపు బీజేపీ మరో వైపు కాంగ్రెస్ వీటికి తోడు మరికొన్ని పార్టీలు బరిలోకి దిగబోతుండటంతో ఎన్నికలు గతంలో మాదిరిగా నల్లేరుమీద నడకేం కాదనే విషయం కేసీఆర్‌కు తెలిసిపోయింది. దీంతో ఈ ఏడాది నిరుద్యోగ భృతితో పాటు మరికొన్ని తాయిలాల ప్రకటనతో పాటు ఇన్నాళ్లు పెండింగ్‌లో ఉన్న హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కేసీఆర్ ఆలోచన చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఎన్నికల సంవత్సరంలో హామీ నెరవేరుస్తున్నాడని తనపై విమర్శలు వస్తే ఛత్తీస్ గఢ్ ప్రభుత్వ నిర్ణయాన్ని చూపించి కాంగ్రెస్‌ను, మోడీ చెప్పిన లక్ష ఉద్యోగాల హామీని చెప్పి బీజేపీని ఇరుకున పెట్టేలా వ్యూహంలో కేసీఆర్ ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది. మరి నిజంగానే తెలంగాణలో ఈ ఏడాది నిరుద్యోగ భృతి అమలు చేస్తారా అనేది బడ్జెట్ సమావేశాల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఫిబ్రవరి 5న కేసీఆర్ నాందేడ్ పర్యటన..

హైదరాబాద్, జనవరి 29 : ఫిబ్రవరి 5న మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించనున్న సంగతి తెలిసిందే.. జాతీయ రాజకీయాలను మరింతగా ఆకర్షించడమే ఈ సభ లక్ష్యం. ఇటీవల ఖమ్మంలో బీఆర్ ఎస్ బహిరంగ సభ నిర్వహించిన సభ విజయవంతం కావడంతో రాష్ట్రం వెలుపల ఇదే తరహాలో మరో సభ నిర్వహిస్తే.. పార్టీలో ఉత్సాహం పెరుగుతుందని నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో.. ఫిబ్రవరి 5న మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమయ్యారు. నాందేడ్ సభకు అవసరమైన ఏర్పాట్లపై గత మూడు రోజులుగా మహారాష్ట్రకు చెందిన కొందరు నేతలు ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ను కలిశారు.ఈ మేరకు కసరత్తులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాందేడ్ లో జరిగే ఈ సభను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే ముందుగా ఈ నెల 29న బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈనేపథ్యంలో.. మహారాష్ట్ర ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కేసీఆర్ కాస్త వెనక్కి తగ్గారు. కాగా.. మహారాష్ట్ర శాసన మండలికి ఎన్నికలు జరుగుతున్నాయి. మండలికి సంబంధించి.. రెండు పట్టభద్రుల, మూడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 30న పోలింగ్ జరగనున్న నేపథ్యంలోనే అక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఆతరువాత ఫిబ్రవరి 2న ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అయితే.. ఇవేవీ సభకు అడ్డు రాకూడదన్న కారణంతోనే బిఆర్ఎస్ సభకు ఫిబ్రవరి 5ను ముహూర్తంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది.వచ్చే నెల 5న మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పీయూసీ చైర్మన్ జీవన్ రెడ్డి, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, హన్మంత్ షిండే పరిశీలించారు. ముందుగా గురుద్వారా సందర్శన ఉంటుందని, ప్రత్యేక పూజల అనంతరం హింగోలి రోడ్డు ఎదురుగా ఉన్న గురుద్వారా సత్కంద్ బోర్డు మైదాన్‌లో బీఆర్ఎస్ చేరికల సమావేశం ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం నాందేడ్ సిటీ ప్రైడ్ హోటల్‌లో మీడియాతో మాట్లాడిన అనంతరం సీఎం కేసీఆర్ హైదరాబాద్ చేరుకోనున్నట్లు సమాచారం. అయితే నాందేడ్ లో సీఎం కేసీఆర్ పర్యటన, సభ నిర్వహణకు సంబంధించి అన్ని అనుమతులు లభించడం విశేషం. తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఛత్రపతి సాహు మహరాజ్ మనవడు, మాజీ ఎంపీ ఛత్రపతి శంభాజీ నిన్న భేటీ అయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలోనూ తెలంగాణ పథకాలు అమలు చేయాలని కోరారు ఆయన. ఈనేపథ్యంలో మహారాష్ట్ర నాందేడ్ లో సీఎం కేసీఆర్ పర్యటనకు సన్నాహాలు మొదలయ్యాయి.

# అంబేద్కర్ వ్యక్తి కాదు ఒక వ్యవస్థ

## అందరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

## అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపనకు భూమి పూజ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్



చేవెళ్ల జనవరి29, (ప్రజాపాలన): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం తిమ్మరెడ్డి గూడ గ్రామం లో జైభీం యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్,గ్రామ సర్పంచ్ శకుంతల పాండు, తాళ్లపల్లి ఎంపీటీసీ గుత్తి సునీత రామస్వామి లు కలిసి నిర్వహించారు.

అంబేద్కర్ వ్యక్తి కాదు ఆయన ఒక వ్యవస్థ

ఈ సందర్భంగా బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి అయన ఒక వ్యవస్థ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మనవాళ్ళకి దిక్సూచి, ప్రపంచం మెచ్చుకుంటున్న ఏకైక మేధావి మేధావి అంబేద్కర్ ఒక్కరేనని, అలాంటి మహనీయుని అవి తరాలు గుర్తుంచుకునేందుకు ఆయన విగ్రహం స్థాపించేందుకు ముందుకు వచ్చిన, జై భీమ్ యువజన సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో మహనీయుల విగ్రహాలను స్థాపించేందుకు ముందుకు వస్తున్న యువజన సంఘాలను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న సర్పంచు లను ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపినారు.

అంబేద్కర్ అందరివాడు

గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడుకాదు అందరివాడు అని,ఇంత గొప్ప మహనీయున విగ్రహ ప్రతిష్టాపన,కార్యక్రమం నా పదవీ కాలంలో ఈ కార్యక్రమం జరుగుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

శంకర్పల్లి మాజీ ఎంపీపీ మాల నర్సింహులు మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్ ఎంతగా కష్టపడితే ఈ రోజు మనం ఆయన విగ్రహాలు పెట్టుకుంటున్నమో అదే స్థాయి లో మనం కష్టపడి ఆయన అడుగు జాడల్లో నడుస్తు ఆయన కన్న కలల్ని నిజం చేయాలి అన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా మార్చి, కోట్ల మంది జీవితాల్లో వెలుగు

జై భీమ్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రపంచ మేధావి అంబేద్కర్ అక్షరాన్ని ఆయుధంగా మార్చి కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడు, అయన జీవిత చరిత్ర చదివి యువత ప్రతిభవంతులు కావాలని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఎంప్లై నీరటి రామ్ చంద్రయ్య,,జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు నీరటి ప్రభాకర్,చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సత్తయ్య ఆంజనేయులు బాలరాజ్ హరీష్ మహిపాల్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# క్విక్ జస్టిస్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

## ప్రతి పేదవాడికి న్యాయం జరగాలి





హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: న్యాయవ్యవస్థలో మెలకువలను జూనియర్ న్యాయవాదులకు అందించడం కోసం క్విక్ జస్టిస్ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము ప్రవీణ్ కుమార్, చందులాపురం భూపతిల ఆధ్వర్యంలో ఆదివారము నాడు హైదరాబాదులో గల తిరుమల్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో శిక్షణా తరగతులను ప్రారంభించారు. జూనియర్ సివిల్ జడ్జెస్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఎగ్జామినేషన్స్ కోసం ప్రిపేర్ అయ్యే న్యాయవాదులకే కాకుండా ప్రతి న్యాయవాదికి న్యాయవ్యవస్థలో గల మెలకువలను అందించాల్సిన అవసరం ఉన్నదని శిక్షణా తరగతులను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా, అతిథులుగా హాజరయిన తెలంగాణ లా సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి , తెలంగాణ ఫుడ్ కమిషన్ మెంబర్ కొంతం గోవర్ధన రెడ్డి, తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ మెంబర్ సిహెచ్ ఉపేందర్, హైకోర్టు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి రఘునాథ్, అడ్వకేట్స్ మ్యూచువల్లీ ఎయిటెడ్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్స్ రాజీవ్ రెడ్డి, అనిల్ కుమార్, నాంపల్లి , రంగారెడ్డి కోర్ట్స్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు మహేష్ రాజ్, సుధాకర్ రెడ్డి న్యాయ నిష్ణాతులు హైకోర్టు బారాసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి టికే శ్రీధర్, ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ రవి కుమార్ లతోపాటు గవర్నమెంట్ ప్లీడర్లు సామల రవీందర్ అరుణ్, డిఎల్ పాండు వెంకటేశ్వరరావు సీనియర్ అడ్వకేట్స్ కే బాలకృష్ణ, ఏ జగన్, నాగేందర్, సంస్థ సలహాదారులు, న్యాయవాది ఇనుగాల భీమారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ న్యాయవాదులకు అనేక సూచనలు సలహాలు అందించారు. ప్రతి ఒక్కరు న్యాయవ్యవస్థలోని మెలకువలు తెలుసుకొని ప్రతి పేదవాడికి న్యాయం అందించాల్సిన అవసరం ఉందని వక్తలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులు ప్రవీణ్ కుమార్ భూపతిలను వారు అభినందించారు. లా సెట్ కన్వీనర్ శ్రీమతి ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ న్యాయవాదులు తప్పనిసరిగా ప్రతిరోజు కోర్టుకు వెళ్లి నిరంతరము న్యాయ వ్యవస్థలో గల విషయాలను తెలుసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు వెలువడే తీర్పులను ఆకలింపు చేసుకొని ప్రతి పేదవాడికి న్యాయం అందించాలని సూచించారు. ఆహార కమిషన్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్విక్ జస్టిస్ సంస్థ నిర్వహించే ఇలాంటి ఏ కార్యక్రమానికైనా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులను వారు అభినందించారు. అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి రఘునాథ్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను అర్థం చేసుకోవాలంటే ఈ దేశానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు అందించినటువంటి గొప్ప భారత రాజ్యాంగాన్ని నిరంతరం అధ్యయనం చేయాల్సినటువంటి అవసరం ఉందని సూచించారు. అనంతరం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్స్ అనే అంశంపై ప్రముఖ న్యాయవాది టికే శ్రీధర్ మాట్లాడుతూ నిష్ణాతులైన న్యాయవాదులుగా సంఘంలో గౌరవ మర్యాదలు పొందడంతో పాటు న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషించే దిశగా జూనియర్ న్యాయవాదులు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నారపాక సురేందర్, మంచర్ల విష్ణువర్ధన్, జీ. ప్రేమలత, సరిత, పద్మావతి, సుమిత్రాదేవి, కె ఎన్వీ రావ్, ఆకుల సైదులు, చిప్పలపల్లి రమేష్, శరత్, గ్యార సతీష్, కొండ్రంపల్లి గిరి బాబు, ప్రదీప్, బాలకృష్ణ, సమంతక, తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో రచ్చ మామూలాగా లేదే

వరంగల్, జనవరి 29 :2018 ఎన్నికల తర్వాత మారిన పరిణామాలు.. భూపాలపల్లి నియోజకవర్గంలోని గులాబీ శిబిరంలో వేడి పుట్టిస్తున్నాయి. ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన గండ్ర వెంకట రమణారెడ్డి తర్వాత గులాబీ కండువా కప్పుకొన్నారు. గండ్రపై పోటీ చేసిన అధికారపార్టీ అభ్యర్థి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఓడిపోయారు. తర్వాత జరిగిన జంపింగ్‌లు సహజంగానే మధుసూదనాచారి వర్గానికి ఇబ్బంది కలిగించాయి. అప్పటి నుంచి రెండు వర్గాలు కలిసి సాగింది లేదు. స్వపక్షంలోనే విపక్షంగా కలహించుకుంటున్నాయి. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మధుసూదనాచారి ఎమ్మెల్సీ అయినప్పటికీ.. ఆయనకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఉంది. దీంతో గండ్ర, చారి వర్గాలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. వేదిక ఏదైనా.. సందర్భం ఎలాంటిదైనా పంతా నీదా నాదా అన్నట్టు ఉంది వీళ్ల రాజకీయం. భూపాలపల్లిలో తెలంగాణ బొగ్గుగణి కార్మిక సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. శిలాఫలకంపై తమ నేత పేరు లేదని ఎమ్మెల్సీ మధుసూదనాచారి వర్గీయులు ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే గండ్ర ఒత్తిడి వల్లే శిలాఫలకంపై ఎమ్మెల్సీ పేరు చేర్చలేదని నినాదాలు చేశారు. దానికి అక్కడే ఉన్న ఎమ్మెల్యే వర్గం కూడా అంతే స్థాయిలో ప్రతిస్పందించింది. రెండు వర్గాలు పోటాపోటీగా నినాదాలు చేయడంతో కొంతసేపు ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు జోక్యం చేసుకుంటేకానీ.. పరిస్థితి అదుపులోకి రాలేదు.వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించేందుకు పార్టీ పెద్దలు దృష్టిపెట్టారు. ఈ సెగ్మెంట్ పరిధిలోని సింగరేణి కార్మికుల ఓట్లపై గురిపెట్టింది అధికారపార్టీ. అందుకోసమే నియోజకవర్గంలో భారీ కార్యక్రమం ఏర్పాటు చేస్తే.. రెండు వర్గాలు అధిపత్యపోరుకు దిగడం చర్చగా మారింది. విపక్షాల వలకు కార్మికులు చిక్కకుండా ఃఉఖా పరిధిలో చర్యలు తీసుకుంటుంటే.. నేతల మధ్య ఇదేం గొడవ అని పార్టీ పెద్దలు అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం.దాదాపు 18వేల మంది యువ కార్మికులను ఆకర్షించాలనేది ఃఉఖా లక్ష్యం. ఇందుకోసం ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు హోదాలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక దృష్టి పెట్టారట. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం వ్యూహాన్ని పసిగట్టలేదో ఏమో.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కుస్తీకి దిగడంతో సమస్య రోడ్డెక్కేసింది.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 30, జనవరి 2023

# 'ఉద్యోగాల ఊచకోత'లకు కారణాలేమిటి?

ప్రపంచంలో అనేక చోట్ల ఆఫీసులున్న గూగుల్, ఎమెజాన్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, మెటా – వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వేల సంఖ్యలో, ఉద్యోగుల్ని తీసివేస్తున్న వార్తల్ని గత కొన్ని నెలలుగా చూస్తున్నాం, చదువుతున్నాం. మరీ, ముఖ్యంగా ఈ మధ్య, నాలుగైదు రోజులుగా మళ్ళీ ఈ వార్తలు ఎక్కువయ్యాయి. ఈ ఉద్యోగుల్లో దాదాపు అందరూ మేధా శ్రమలు చేసేవారే. వీరు చేసే మేధాశ్రమ, ప్రధానంగా సాఫ్ట్‌వేర్‌కి సంబంధించినదే. 'సాఫ్ట్‌వేర్' అంటే, కొన్ని రకాల కంప్యూటర్ ప్రోగ్రాముల కూడిక అని చెప్పవచ్చును. 'ప్రోగ్రాం' అంటే, కంప్యూటర్ల ద్వారా కొన్ని పనులు చేయించడానికి రాసే కొన్ని సూచనల కూడిక. బ్యాంకుల్లో, రైల్వేస్టేషన్లలో, విమానాశ్రయాల్లో, ఫ్యాక్టరీలలో, టీవీల్లో, సినిమాల్లో, ఫోనుల్లో, చిన్నా –పెద్దా వర్తకాల్లో, అనేక రకాల పనిస్తలాల్లో, వాటికి తగ్గ సాఫ్ట్‌వేర్‌ని తయారు చేసి ఇవ్వడం సాఫ్ట్‌వేర్ కంపెనీల్లోని మేధో శ్రామికులు చేసే పని. (ఆ సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగించడం వల్ల ఆ పని స్తలాల్లో గతం కంటే, అతి తక్కువ మందితో ఎక్కువ పని జరిగితేనే ఆ సాఫ్ట్‌వేర్‌ని యజమానులు కొంటారు –అనే విషయం గుర్తుపెట్టుకోవాలి.) సాఫ్ట్‌వేర్ అనేది కూడా ఒక 'సరుకు'. ఆ సరుకుని సాంకేతిక జ్ఞానంతో (టెక్నాలజీతో) తయారు చేస్తారు కాబట్టి, ఆ ఉద్యోగుల్ని 'టెకీలు' అంటూ వుంటారు. ఆ టెకీలని పెద్ద సంఖ్యలో ఉద్యోగాల్లోనించీ తీసివేస్తూ, ఆ కంపెనీ యజమానులు రక రకాల కారణాలు చెపుతున్నారు. 2022లో, వెయ్యి సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో 2 లక్షల 30 వేల మందిని ఉద్యోగాల్లో నించీ తీసేశారు. అందుకే, 2022ని 'పీడకలల సంవత్సరం' ('నైట్‌మేరిష్ ఇయర్') అన్నారు. ఉద్యోగుల్ని తీసెయ్యడానికి యజమానులు చెప్పే కారణాలు కొన్ని ఇప్పుడు ఇలా ఉన్నాయి: కంపెనీల ఆదాయాల్లో (అంటే, లాభాల్లో) పెరుగుదల లేదట! వాళ్ళ సరుకులకి డిమాండు తగ్గిందట! కంపెనీలకు ఖర్చులు ఎక్కువయ్యాయట! కస్టమర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాల్ని ఆశిస్తున్నారట! కరోనా కాలంలో జనాలు ఇళ్ళకే పరిమితం అయ్యి, సరుకుల్ని ఆన్‌లైన్‌లో తెప్పించుకునే పద్ధతి ఎక్కువవడంతో, ఎక్కువమంది ఉద్యోగుల్ని పెట్టుకున్నారట! ఆ డిమాండు అలాగే కొనసాగుతుందనుకున్నారట! కానీ, ఆ తర్వాత, డిమాండు తగ్గడంతో, ఆన్‌లైన్ వ్యాపారం మందగించడం వల్ల, తప్పని సరై అదనంగా వున్న ఉద్యోగుల్ని తీసెయ్యాల్సి వచ్చిందట! బ్యాంకులకు చెల్లించాల్సిన వడ్డీలూ అవీ ఎక్కువ అవుతున్నాయట! పత్రికల్ని ఇలా చదివి అలా పడేస్తే, 'నిజమే గదా కంపెనీల వారి బాధలు' అనిపిస్తాయి. అసలు నిజాలు వేరేగా వుంటాయి. అన్ని ఉత్పత్తి శాఖల్లో లాగే, 'సాఫ్ట్‌వేర్' రంగంలో కూడా అనేక మంది ప్రైవేటు పెట్టుబడిదారులు (కంపెనీల పేరుతో) ఉంటారు. ఒకరు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టి, టెకీలతో ఒక రకం ప్రోగ్రాములు తయారు చేయించి, వాటిని అమ్మి, లాభాలు సంపాదిస్తూ వుంటే, మిగతా పెట్టుబడిదారులు కూడా, ఆ రంగంలోకే దిగుతారు. దీనికి ఎన్నో ఉదాహరణలు ఇవ్వొచ్చు. ఒక్క ఉదాహరణ చూద్దాం. జనాలు తమ డబ్బుని ఇతరులకు పంపడానికి, ఒక కంపెనీ వాడు ఒక సాఫ్ట్‌వేర్ తయారు చేసి, లాభాలు సంపాదిస్తూ వుంటే, ఇంకో పదిమంది బైల్దేరి అదే రకం వ్యాపారంలోకి దిగుతారు. సమాజంలో, అసలు ఏ రకం సాఫ్ట్‌వేర్లు ఎన్ని కావాలి? – అనే సమిష్టి ప్లాను వుండదు. దాంతో, అనేక కంపెనీల వాళ్ళు పోటీలుపడి మరీ, ఎడా పెడా సాఫ్ట్‌వేర్లని తయారుచేయిస్తారు. అది, మార్క్స్ మాటల్లో చెప్తే, 'అమితోత్పత్తి అనే అంటురోగానికి' దారితీస్తుంది. అమితోత్పత్తిని అమ్ముకోడానికి, వాటిని కొనే కస్టమర్ల కోసం (మార్కెట్ కోసం) వేట సాగుతుంది. సరుకులు తయారు చేయించే పెట్టుబడిదారుల మధ్య సమన్వయం గానీ, ఒక ఉమ్మడి ప్లాను గానీ వుండదు కాబట్టి, మార్కెట్‌లో అమ్మగలిగే దానికన్న ఎన్నో రెట్లలో సరుకులు తయారవుతాయి. అవి అమ్ముడు అయ్యే వరకూ, మళ్ళీ కొత్తగా సరుకుల్ని (సాఫ్ట్‌వేర్లని) తయారు చేయించడం వీలు కాదు. అలాంటప్పుడు సాఫ్ట్‌వేర్ తయారీ గతంలో కంటే ఎక్కువ స్తాయిలో అవసరంగా ఉండదు. దాంతో, ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో కొంత భాగాన్నో, చాలా భాగాన్నో పనుల్లోనించీ తీసేస్తారు. (పనుల్లో నించీ తీసివేయడానికి ఇంకో కారణం, సాఫ్ట్‌వేర్ రంగంలోనే, తక్కువ మందితో ఎక్కువ పని చేయించగలిగే సాఫ్ట్‌వేర్లు తయారు కావడం కూడా. సాఫ్ట్‌వేర్ రంగంలో వచ్చిన ఈ సంక్షోభం సమాజంలోని ఇతర శాఖలకి కూడా సోకుతుంది. ఆ వివరాలు ఇక్కడ చూడలేము.) అప్పటికే పనులు లేకుండా వున్న నిరుద్యోగ సాఫ్ట్‌వేర్ కార్మిక జనాభాలోకి ఈ కొత్త నిరుద్యోగులు కూడా చేరతారు. కంపెనీలో ఇంకా వున్న చాలామంది కార్మికులకు, ఫుల్‌టైం ఉద్యోగాలు, పార్ట్‌టైం ఉద్యోగాలుగా మారతాయి. జీతాలు తగ్గిపోతాయి. వీరు కూడా దాదాపు నిరుద్యోగులతో సమానం అవుతారు. ఫుల్‌టైం పనుల్లో వున్న కార్మికులకు కూడా జీతాలు తగ్గించి వేస్తారు. 'సరుకు అమ్ముడు పోవడం లేదు కాబట్టి, ఫుల్‌జీతాలు ఇవ్వలేము' అంటారు. జీతాలు ఎంత తగ్గించినా కార్మికులు దానికే అంగీకరించవలసిన పరిస్తితి ఏర్పడుతుంది. గతంలో ముగ్గురో, నలుగురో పని చేసే ఒక కార్మిక కుటుంబంలో, ఒకరికో ఇద్దరికో పనులు పూర్తిగా పోయి, మిగిలిన వారి జీతాల తోటే అందరూ బతకవలసి వస్తుంది. ఇక, అందరికీ ఉద్యోగాలు పోయిన కార్మిక కుటుంబాన్ని తీసుకుంటే, దాని సంగతి చెప్పడానికేమీ వుండదు పస్తులూ, జబ్బులూ, బిచ్చమెత్తడాలూ, దొంగతనాలూ, హత్యలూ, ఆత్మ హత్యలూ తప్పు! (నిలకడగా లేని ఆర్ధిక వ్యవస్త వల్ల, ఉద్యోగ భద్రత లేని కారణంగా, భారత దేశపు నగరాల్లో వారానికి 50 మంది చొప్పున ఆత్మహత్యలు చేసుకుంటున్నారని 2021 నాటి ప్రభుత్వపు లెక్కలే చెపుతున్నాయి)ఉద్యోగాల ఊచకోత జరిగే కాలమే, సంక్షోభకాలం! సంక్షోభం అనేది పెట్టుబడిదారీ వర్గానికి అనుకున్నంత 'లాభం' సంపాదించలేని సమస్యగా వుంటే, కార్మికవర్గానికి 'జీవితావసర ఉత్పత్తులు' సంపాదించలేని (జీవించడమే సాధ్యం కాని) సమస్యగా వుంటుంది. వీరు వేరు వేరు వర్గాలు. యజమాని వర్గానికి 'లాభం' తగ్గే సమస్య అయితే, శ్రామికవర్గానికి రోజూ తిండి తినడమే సాధ్యం కాని సమస్య! కాబట్టి, 'సంక్షోభం' అనేది ఇరువర్గాలకూ ఒకే అర్ధంతో కాదు, వేరు వేరు అర్ధాలతో వుంటుంది. పెట్టుబడిదారీ విధానం సృష్టించే అనర్ధాలకు పరిష్కారం ఒక్కటే. అది, పెట్టుబడిదారీ విధానాన్నే రద్దు చెయ్యడం! అంటే, శ్రమదోపిడీని రద్దు చెయ్యడం! ఇదెలాగూ ఇప్పట్లో జరిగే పని కాదుగదా? ఇప్పుడు ఏమి చెయ్యాలీ అంటే, మేధాశ్రామికులైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా సంఘాలు పెట్టుకోవాలి. (పూనా, చెన్నై, హైదరాబాదు, బెంగుళూరు లాంటి చోట్ల కొన్ని ఉన్నట్టు సమాచారం.) ఉద్యమాలు చెయ్యాలి. ఉదాహరణకి సమ్మె లాంటివి, వాటికి అనుమతులు ఉన్నా, లేకపోయినా! సమ్మెల వల్ల ఉపయోగం ఉంటుందా అనే ప్రశ్న రావచ్చు. దానికి, మార్క్స్ ఎంగెల్సులు ఇచ్చిన వివరణలు చూద్దాం! ఎంగెల్సు: 'సమ్మె వల్ల ఉపయోగం ఏమీ వుండదని తెలిసి కూడా కార్మికులు సమ్మెకు ఎందుకు పూనుకుంటారని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఎందుకంటే, అది తప్పనిసరి. యజమానులు చేసే ప్రతి తగ్గింపుకూ కార్మికులు నిరసన తెలిపి తీరాలి. 'మనుషులుగా మేము ప్రస్తుత సామాజిక పరిస్థితులకే లొంగి జీవించడం కాదుబీ ఈ సామాజిక పరిస్థితులే మారాలి, మేము మనుషులుగా బతకడానికి వీలుగా!' అని కార్మికులు ఆశిస్తారు.

# ఎవరు దేశభక్తులు ? ఎవరు దేశద్రోహులు ?

''భారత రిపబ్లిక్ లోని యువతీ యువకులారా! సిపాయిలారా! విశ్రాంతిగా, నిరర్ధకంగా నిలబడకండి. అడుగులో అడుగు వేస్తూ కార్యోన్ముఖులు కండి. తీవ్రమైన ఆకలి, పేదరికం మీకు సవాలు విసురుతోంది! దాన్ని తిప్పికొట్టాల్సి ఉంది. మీరొక మంచి మిషన్ (ధ్యేయం)లో నిమగమై ఉన్నారు. దేశం అన్ని వైపులా, అన్ని మూలల్లో విప్లవ జ్వాలలు అంటుకుంటున్నాయి. ప్రజల్ని సమాయత్తం చేయండి. వినిపిస్తున్న బిగుల్ ధ్వని (యుద్ధభేరి) వినండి. విని కదలండి. ఇలాగే నిశ్చేష్టులై నిస్సారంగా జీవితం గడపకండి..''ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 'వికాస్' అనే మాట తరచూ మాట్లాడుతూ ఉంది. అది అణగారిన వర్గాల రక్తమాంసాల్ని, మైనార్టీల అస్థిపంజరాన్ని కార్పొరేట్ శక్తులకు నైవేద్యం పెడుతూ దేశాన్ని ఏ ప్రగతి మార్గంలో నడిపిస్తోంది? దేశంలోని ప్రతి సగటు మనిషి గుండెమీద చేయివేసుకుని, తమకు తిండి, బట్టా దొరుకుతున్నాయా? అని–తమ పిల్లలకు సరైన చదువు చెప్పించగలుగుతున్నామా? అని ప్రశ్నించుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ దేశ ప్రజలకు ఆరోగ్య సదుపాయం, రవాణా సౌకర్యాలు సరిగా అందుతున్నాయా? యువతకు ఉపాధి లభిస్తోందా? రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకోగలుగుతున్నారా? అని ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది. దేశ ప్రజల్ని మతాల ప్రాతిపదికన, కులాల ప్రాతిపదికన, ఆర్థిక స్తోమతల ప్రాతిపదికన విభజించి పాలిస్తూ 'దేశ్ కా వికాస్' ఎలా తేగలుగుతున్నారో ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. బ్రిటిష్ వాడు విభజించి పాలించాడంటే అర్థం చేసుకోవచ్చు. వాడు విదేశీయుడు. ఇప్పుడు మరి వీరికేమయ్యింది? అందరం ఈ దేశ వాసులమే కదా ? మరి, ఈ దేశ ప్రజలకు ఏమైందీ? అజ్ఞానానికి, మూర?త్వానికి పట్టం కడుతున్నారు? ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది. దేశ భక్తుడు షహీద్ భగత్‌సింగ్ ఎందుకు గుర్తుకు రావడం లేదూ? ఈ దేశాన్ని రక్షించుకోవడానికి రక్తం చిందించిన అమరవీరులైన దేశభక్తులెవరూ ఎందుకు గుర్తుకు రావడం లేదూ? ఎందుకు దేశద్రోహులను, మోసగాళ్ళను గద్దెనెక్కిస్తున్నాము? మనం ఒక హిందూ, ఒక ముస్లిం, ఒక క్రైస్తవుడిగా పుట్టడమన్నది యాదృచ్ఛికం. ఎవరు, ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాలన్నది ఎవరి ఆధీనంలోనూ ఉండదు కదా? ఏది ఏమైనా, అందరం ఈ దేశ వాసులం. భారతీయులం. అంతకన్నా ముఖ్యం... అందరం మనుషులం! తేడాలెందుకూ? విభజనలెందుకూ? కుట్ర పూరితంగా విభజనలు ప్రోత్సహించే వారి ఆట కట్టించాలి కదా? అబద్ధాలు చెపుతూ పుకార్లు ప్రచారం చేసే వారి భరతం పట్టాలి కదా? కరోనా కష్ట



కాలంలో లక్షలమంది వలస కార్మికులకు కనీసం రైలు, బస్సు సౌకర్యం కల్పించలేని ప్రభుత్వ అసమర్థత ఎందుకు కనిపించడం లేదూ? లక్షల కోట్లు బ్యాంకు దోపిళ్ళు చేసిన వారిని మాత్రం భద్రంగా దేశం దాటిస్తారా? అదేనా ఈ దేశ చౌకీదారు చేయాల్సిన పని? అధిక సంఖ్యాకులైన సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపలేని – 'ప్రజా సేవకులు' మనకు అవనరమా ? ఈ దేశంలోని యువతరాన్ని సంభోదిస్తూ దేశభక్తుడు షహీద్ భగత్‌సింగ్ చెప్పిన మాటలు ఇలా ఉన్నాయి... ''భారత రిపబ్లిక్ లోని యువతీ యువకులారా! సిపాయిలారా! విశ్రాంతిగా, నిరర్ధకంగా నిలబడకండి. అడుగులో అడుగు వేస్తూ కార్యోన్ముఖులు కండి. తీవ్రమైన ఆకలి, పేదరికం మీకు సవాలు విసురుతోంది! దాన్ని తిప్పికొట్టాల్సి ఉంది. మీరొక మంచి మిషన్ (ధ్యేయం)లో నిమగమై ఉన్నారు. దేశం అన్ని వైపులా, అన్ని మూలల్లో విప్లవ జ్వాలలు అంటుకుంటున్నాయి. ప్రజల్ని సమాయత్తం చేయండి. వినిపిస్తున్న బిగుల్ ధ్వని (యుద్ధభేరి) వినండి. విని కదలండి. ఇలాగే నిశ్చేష్టులై నిస్సారంగా జీవితం గడపకండి..'' భగత్‌సింగ్ ఆయన కాలంలో చెప్పిన మాటలు ఈ కాలానికి కూడా పనికొస్తాయి. అందువల్ల ఆయన కన్న కలల్ని నిజం చేయాల్సిన బాధ్యత ఈ తరం యువతీ యువకుల మీద ఉంది. వారంతా తీవ్రంగా ఆలోచించాలి. లేవాలి. లేచి, కార్యాచరణకు పూనుకోవాలి. లేకపోతే ఇంకా ఇంకా నష్టం జరిగిపోతుంది. ఆ తర్వాత పశ్చాత్తాపంలో కుమిలిపోయినా లాభం ఉండదు. హిట్లర్ పరిపాలనా కాలంలో ఫాసిజాన్ని వ్యతిరేకించే ఒక కార్యకర్త, కవి పాస్టర్ నిమోలర్ ఒక కవిత రాశాడు. అది తెలుగులోకి తెస్తే ఇలా ఉంటుంది... మొదట వాళ్ళు కమ్యూనిస్టుల కోసం వచ్చారు/ అప్పుడు నేనేం మాట్లాడలేదు– కారణం, నేను కమ్యూనిస్టుని కాదు కాబట్టి!/ తర్వాత వాళ్ళు ట్రేడ్ యూనియన్ వారికోసం వచ్చారు./ అయినా నేను మాట్లాడలేదు–/ కారణం, నేను ట్రేడ్ యూనియన్‌లో లేను కాబట్టి! / ఆ తర్వాత వాళ్ళు యూదుల కోసం వచ్చారు/ అప్పుడూ నేనేం మాట్లాడలేదు –/ కారణం, నేను యూదుణ్ణి కాదు కాబట్టి! / వాళ్ళు మళ్ళీ నాకోసం వచ్చారు – అంతే / అప్పటికి, నా గురించి మాట్లాడే వాళ్ళే మిగల్లేదు. జరుగుతున్న అన్యాయాల సెగ మనకు తగలడం లేదు కదా అని తమాషా చూస్తూ ఉంటే, ఆ తర్వాత మన గురించి గొంతెత్తే వారే ఉండరు. సంఘ్ పరివార్, బీజేపీలు కలిసి ఆ హిట్లర్ పథకాన్ని ఇక్కడ ఈ దేశంలో అమలు చేయాలని అనుకుంటున్నప్పుడు – దేశ ప్రజలు ఏం చేయాలి? అన్యాయాల మీద, అబద్ధాల మీద, అరాచకాల మీద అజ్ఞానం మీద, మూర?త్వం మీద, పుకార్ల మీద, కుట్రల మీద, మనుషుల విభజన మీద తీవ్రంగా విరుచుకుపడాలి కదా? ఓర్చుకుని, నోరుమూసుకుంటే అది మరింత వినాశనానికే దారితీస్తుంది. మానవ జాతి అంతా ఒక్కటే అయినప్పుడు, ఈ దేశ వాసుల్లోనే కొందరు మనవారు కొందరు పరాయివారు ఎలా అవుతారు? మన అన్నా తమ్ముళ్ళు అక్కా చెల్లెళ్ళు ఉత్తపుణ్యానికి చనిపోతూ ఉంటే, విభజించి పాలిస్తున్న ఈ పాలకులు గొప్ప పాలన అందిస్తున్నారని మనమిక్కడ వేడుకలు చేసుకుందామా ? దేశభక్తులు షహీద్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు లు 20 మార్చి 1931న పంజాబ్ గవర్నర్‌కు ఒక లేఖ పంపించారు. అందులోని సారాంశం ఇలా ఉంది...''–మేం చెప్పదల్చుకున్నదేమంటే, ఇక్కడ యుద్ధం ప్రారంభం కానే అయ్యింది. శ్రామికుల శ్రమ శక్తిని అన్యాయంగా దోచుకుని బలిసిపోతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఈ యుద్ధం కొనసాగుతుంది. దోచుకునే కార్పొరేట్లు బ్రిటిషు వారయినా, స్వదేశీయులైనా మాకు ఒక్కటే... వాళ్ళంతా ఒక్కటై సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. జీవితాలు దుర్భరం చేస్తున్నారు. అందుకే చెపుతున్నాం. దోపిడీని, అణచివేతను ఇక ఎంతమాత్రమూ సహించం. రక్తం తాగేవాడు స్వదేశీయుడైతేనేమిటీ? విదేశీయుడైతేనేమిటి? మాకు అందరూ శత్రువులే!'' ఆనాడు ఆ దేశ భక్తులు వెలిబుచ్చిన ఆవేదనను ఇప్పుడు ఈ దేశ ప్రజలందరూ మళ్ళీ వెలిబుచ్చాల్సిన అవసరం వచ్చింది. కారణం ఇప్పుడు సమకాలీనంలో కూడా అదే పరిస్థితి ఉంది. ''ఒకప్పుడు జర్మనీలో జరిగినట్టుగానే ఇప్పుడు భారతదేశంలో బీజేపీ ప్రభుత్వం – అసలు సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ఉంది'' అన్నారు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షులు జస్టిస్ మార్కండేయ కట్జూ. అసలు సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మన దేశ నాయకులు ప్రచారం చేస్తున్న అంశాలు: 1. పురాణాల్లో సైన్సు ఉంది. 2. మసీదులో లింగం ఉంది. 3. హిందీ భాషని దేశంలో తప్పనిసరి చేయాలి. 4. ముస్లింలను దేశం నుండి తరిమేయాలి. 5. ఘర్ వాపసీ – ఇతర మతాలలో ఉన్న వాళ్ళందరూ ఒకప్పుడు హిందువులే గనక వారందరూ మళ్ళీ ఇంటికి తిరిగి రావాలి. అంటే హిందువులుగా మారాలి. 6. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ దేశంలో ఎలాంటి హక్కులు ఉండకూడదు. 7. మొఘల్ చక్రవర్తులు దుర్మార్గులు. వారి కట్టడాలు, ఆనవాళ్ళు ఈ దేశంలో ఉండకూడదు. 8. స్త్రీల వస్త్రధారణ విధానాల వల్లనే రేప్‌లు జరుగుతున్నాయి. 9. ఆవు మూత్రం, ఆవుపేడలతో అన్ని రోగాలు నయం చేసుకోవచ్చు. 10. ఓం శబ్దం లోని మహత్తును నాసా కూడా గుర్తించింది – ఇలా ఇష్టం వచ్చిన విషయం మీద ఇష్టం వచ్చిన విధంగా అబద్ధాలు మాట్లాడుతూ దేశ ప్రజల్ని అయోమయంలో పడేయాలని వారు అనుకుంటున్నారు. అలా కాలక్షేపం చేస్తూ, అధికారంలో కొనసాగవచ్చు– నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుకోవచ్చునన్నది వారి ఆలోచన !ఐన్‌స్టీన్ లాంటి మహా శాస్త్రవేత్త, గోథే లాంటి మహా రచయిత, బెథోవెన్ వంటి మహా సంగీతకారుడు, కాంట్, నీషే, మార్క్స్ లాంటి గొప్ప తత్వవేత్తలు అందరూ జర్మన్లే. కాని 1933లో జర్మనీ–హిట్లర్ ఆధీనంలోకి రాగానే, పరిస్థితుల్ని పూర్తిగా మార్చేశాడు. సమస్యలన్నింటికీ యూదులే కారణమని ప్రచారం చేశాడు. ఆలోచనాపరుల మెదళ్ళలో కూడా విషం నింపాడు. ఫలితం ఏమైంది? సుమారు 60 లక్షల మంది యూదులను గ్యాస్ ఛాంబర్ లోకి పంపి హత్య చేయించాడు. చరిత్ర పుటల్లో కనీవినీ ఎరగని దుర్మార్గం అక్కడ జరిగిపోయింది. పోలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే ఫాసిజం పోకడలు ఇప్పుడు ఇక్కడ ఈ దేశంలో కూడా వున్నాయి. తమకు తాము దేశ భక్తులమని ప్రకటించుకున్న వారు, దేశ స్వాతంత్ర్యానికి ముందు గానీ తర్వాత గానీ చేసేదంతా దేశద్రోహమేనన్నది తేలిపోయిన తర్వాత, రగిలిపోతున్న ఈ దేశ ప్రజలు ఆచరణ లోకి దిగకుండా ఉంటారా? సామాన్యుల సంఘటిత శక్తిని తక్కువగా అంచనా వేసే ఈ పాలకులే భవిష్యత్తులో అవహేళనకు గురికాబోతున్నారు. నియంతలకు చరిత్ర ఏ గతి పట్టిస్తూ వచ్చిందో మనందరికీ బాగా తెలుసు !

# వందే భారత్ సామాన్యుడికి అందేనా...

వందే భారత్ రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుందని ఇదొక గొప్ప విజయమని రైల్వేశాఖ ప్రకటించింది. దేశ ప్రధానమంత్రితో పాటు ఇద్దరు కేంద్ర మంత్రులు, గవర్నర్ అందరూ పండగవేళ ఆ రైలు గురించే మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నిజమైన పండగ వచ్చిందని ప్రధానమంత్రి అభివర్ణించారు. అయితే ఇక్కడ ఆలోచించాల్సిన విషయమేమిటంటే...సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905 రూపాయల చార్జీ ఉంది. సాధారణంగా సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో చార్జి 172 రూపాయలే కాగా, అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. వందే భారత్ రైలుకు సికింద్రాబాద్ నుంచి విజయవాడకు నాలుగు గంటల సమయం పడుతోంది. ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాలా? వందేభారత్‌లో విమానం తరహాలో సదుపాయాలు ఉన్నాయని ఎంతగా ఊదరగొట్టినప్పటికీ ప్రయాణికుల నుంచి ఆశించిన స్పందన లేదు. సికింద్రాబాద్ నుంచి విశాఖకు నడిపే సూపర్‌ఫాస్ట్ రైళ్లలో దురంతో ఎక్స్‌ప్రెస్ అతి ముఖ్యమైనది. దీనిలో ఫస్ట్ ఎసి, సెకండ్ ఎసి, థర్డ్ ఎసి కోచ్‌లు ఉంటాయి. అన్నీ స్లీపర్ బెర్తులే. దురంతోలో ఫస్ట్ ఎసి టికెట్ ధర 2,800 రూపాయలు, సెకండ్ ఎ.సి 2,300 రూపాయలు, థర్డ్ ఎ.సి 1,630 రూపాయలుగా ఉంది. ఈ ఎక్స్‌ప్రెస్ కూడా గంటకు 130 కిలోమీటర్ల నుంచి 140 కిలోమీటర్ల వేగంతో వెళ్తుంది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా విశాఖకు 10 గంటల 10 నిమిషాల వ్యవధిలో చేరుకుంటుంది. ఇక వందే భారత్ రైలు ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు 3,170 రూపాయలుగా ఉంది. ఇందులో స్లీపర్ బెర్తులు ఉండవు. అన్నీ చైర్ సీటింగ్ మాత్రమే. సికింద్రాబాద్ నుంచి 8.30 గంటల ప్రయాణంతో విశాఖకు చేరుకోవచ్చు. దురంతోతో పోల్చుకుంటే గంటా 40 నిమిషాలు ముందుగా వందేభారత్‌లో ప్రయాణించవచ్చు.

ఇవన్నీ చూసిన తర్వాత సగటు ప్రయాణికుడు వందేభారత్ కంటే దురంతో వైపే ఆసక్తి చూపిస్తున్నాడు. గంటన్నర వ్యత్యాసానికి అంత డబ్బు చెల్లించి, అదీ స్లిపర్ బెర్తులు లేకుండా చైర్‌లో కూర్చొని వందేభారత్‌లో వెళ్లే కంటే ఇతర సూపర్ ఫాస్ట్



రైళ్లలో ప్రయాణించడం మేలని ప్రయాణికులు భావిస్తున్నారు. వందేభారత్‌లో 1,128 సీటింగ్‌కు కాను 1,050 సీట్లు చైర్ కార్ సదుపాయంతో ఉన్నాయి. మిగిలినవి ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు కేటాయించారు. ఎగ్జిక్యూటివ్ క్లాసులో ఏకంగా 400 రుపాయలు వరకు చార్జీ చేస్తున్నారు. విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి పది రోజుల ముందు బుక్ చేసుకుంటే విమానం టికెట్ 3,900 రూపాయలకే లభిస్తుంది. ప్రయాణ సమయం గంట మాత్రమే. అదే వందే భారత్ రైలులో ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌కి 3,170 రూపాయలు తీసుకుంటున్నారు. ప్రయాణ సమయం 8.30 గంటలు. ఇంకో 700 రూపాయలు అదనంగా పెడితే విమానం ఎక్కి ఏకంగా ఏడు గంటల సమయం ఆదా చేసుకోవచ్చు.

ఈజిప్టు లో గంటకు 230 కిలోమీటర్లు, మొరాకో లో 320 కిలోమీటర్లు, జపాన్ లో 374 కిలోమీటర్లు, ఫ్రాన్స్‌లో 357 కిలోమీటర్లు, స్పెయిన్‌లో 400 కిలోమీటర్లు, చైనాలో 420 కిలోమీటర్ల వేగంతో వెళుతున్న రైళ్ళను ఉపయోగిస్తుంటే మనం గంటకు 300 కిలోమీటర్ల వేగాన్నైనా ఎప్పటికి చేరుకుంటాం? ఒకవేళ చేరుకుంటే సామాన్యుడు ప్రయాణించగలడా?

## నేడు బోనకల్ లో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం



బోనకల్, జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు మండల కేంద్రంలో ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు మధిర నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశ%శీ% నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి భారీ ఎత్తున నియోజకవర్గ స్థాయి నుండి జనసమీకరణ చేయాలని పొంగులేటి అనుచరులకు ఆదేశించారు. ఈ ఆత్మీయ సమావేశం మొదటగా పినపాక నుంచి విడతల వారీగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానిలో భాగంగా ఈ నెల 30 న సోమవారం మధిర నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశమును బోనకల్ మండల కేంద్రంలో ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నారు. కావున మధిర నియోజకవర్గం లో భారీ ఎత్తున ప్రజలు శ్రీనివాస్ రెడ్డి అభిమానులు ఈ ఆత్మీయ సమావేశమునకు తరలిరావాలని పొంగులేటి అనుచరులు కోరుతున్నారు.

## టోర్నమెంట్ అశోక క్రికెట్ కప్ 2 ప్రారంభించిన మల్ రెడ్డి రంగారెడ్డి




ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజవర్గం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ని కమ్మ గూడెంలో తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ తెలంగాణ పిసిసి సభ్యులు కాకుమాను సునీల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అశోక క్రికెట్ 2 కప్ టోర్నమెంట్లో క్రీడాకారులు పాల్గొన్నా పది జట్లు తో 170 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణ పిసిసి సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని క్రీడాకారులను దూషించి మాట్లాడుతూ. భవిష్యత్తులో క్రీడారంగం యువతకు మార్గదర్శకంగా ఉంటుందని ఆయన అన్నారు. క్రీడారంగం మానసికంగా శారీరకంగా ఎంతో ఉపయోగపడుతుందని. ఎదుగుదలకు తోడ్పడుతుంది క్రికెట్ క్రీడారంగం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈరోజు ప్రభుత్వం క్రీడా స్థలాలు ఇప్పిస్తామని చెప్పి ఎక్కడ ఏసిన గొంగళి చందంగా ఉందని ఈ ప్రభుత్వం పైన మండిపడ్డారు. క్రీడాకారులకు నైపుణ్యతకు చేయూతను ఇవ్వాలని యువత గెలుపు ఓటమిన సహజమేనని క్రీడాకారులు నైపుణ్యత చాటుకోవాలని క్రికెట్ టోర్నమెంట్ ఉదేశమని మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్రీడాకారులు కమ్మగూడ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. .

## జోగన్ పల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగ్ రావు



కోరుట్ల, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి (శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ దత్తత దేవాలయం) బ్రహ్మోత్సవం లో భాగంగా ఆదివారం రోజున స్వామి పుష్ప యాగం నాగవెల్లి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి సప్తవరణాల కార్యక్రమంలో ఆలయంలో ప్రదక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావుకి ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేసి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో వృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు . వీరితోపాటు కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క నర్సయ్య,తెలు రాములు, జోగన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత




శంకరపట్నం జనవరి 29 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం గద్దపాక గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన కనుకుంట్ల కమలమ్మ ఇటీవలే చనిపోగా ఆదివారం కమలమ్మ కుటుంబ సభ్యులకు గద్దపాక యూత్ సభ్యులు 50 కిలోల బియ్యాన్ని వారి ఆదరణగా అందజేశారు. గ్రామంలో గత కొంతకాలంగా ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి అండగా ఓదార్పుగా గద్దపాక యూత్ సభ్యులు వారికి తోచినంతగా 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# సమాజ సేవే ... ద లైట్ ఫౌండేషన్ లక్ష్యం

### ఆరోగ్య శిబిరాలతో ఉచిత వైద్యం
### క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం
### అన్నార్థులకు ఆపన్న హస్తం
### ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్








వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజాపాలన : కృషి వుంటే మనుషులు ఋషులవుతారని అన్నాడు ఓ కవి. ఒక పని చేయాలనుకుంటే దానికి సంబంధించిన పక్కా ప్రణాళిక రచన చేసుకోవాలి. ఆ ప్రణాళికను పకడ్బందీగా అమలుపరచుటకు కార్యదీక్ష పట్టుదల అత్యంత ఆవశ్యకం. ఆ ఖోవకు చెందిన వ్యక్తే ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్. వైద్య వృత్తితో పాటు అదనంగా సమాజ సేవ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. లక్ష్యం నిర్దేశం మంచిదైనప్పుడు భగవంతుని ఆశీస్సులు కూడా మెండుగా ఉంటాయనే నమ్మకంతో ఫౌండేషన్ కు పునాదులు పడ్డాయి.

**2018 లో ద లైట్ ఫౌండేషన్ స్థాపన :**

ద లైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు, జాతీయస్థాయిలో రాణించే క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం, అన్నార్థులకు ఆపన్న హస్తం అందించడం, రక్తం సేకరణ శిబిరాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

**ఆరోగ్య శిబిరాలతో ఉచిత వైద్యం :**

నేటి సమాజం ధనం మూలం ఇదం జగత్ అనే నానుడికి కట్టుబడి ఉంది. ధనాన్ని సంపాదించడం ముఖ్యమే అయినా దాన్నే వ్యసనంగా చేసుకోరాదనుకున్నారు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్. తాను సంపాదించిన దానిలో కొంత భాగం సమాజం సేవ వైపు మళ్ళిస్తున్నారు. అందులో భాగంగా దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి ఉచిత వైద్యంతో పాటు ఆర్థికంగా ఆదుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు పలు రకాల జబ్బులు వచ్చినప్పుడు డాక్టర్ తుప్ప ఆనంద్ చేతి స్పర్శ తాకితే చాలు జబ్బు నయమవుతుందని ప్రగాఢంగా నమ్ముతారు. మందులతో కాకుండా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుకునేందుకు జిమ్ చేయాలని సూచిస్తున్నారు. తిండి కలిగితే కండ కలదోయ్ కండ కలవాడేను మనిషోయ్ అన్నారు గురజాడ అప్పారావు. మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అనారోగ్య బాధితులకు ఉచితంగా మందులు వైద్య చికిత్స కొరకు ఖర్చులు భరించారు. దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సకు తనకు తోచిన ఆర్థిక సహకారం అందించారు.

**క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం :**

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలంటే ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండాలి. అందుకు తగిన మౌలిక వసతులు, కఠోర శ్రమ సాధించాలనే లక్ష్యం ఉండాలి. గ్రామీణ స్థాయిలో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి సాన పెడితే మంచి క్రీడాకారులు తయారవుతారు. మన చిన్ననాటి ఆటలు కబడ్డీ, ఖో ఖో, గిల్లి పాన, లగోరి వంటి క్రీడలలో ఎంతో నైపుణ్యంతో ఆడగలిగే స్థాయి గ్రామీణ క్రీడాకారులది. చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తే ఎందరో జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదుగుతారు. గ్రామం, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు, మౌలిక వసతులు కల్పించడంలో నేనున్నానని భరోసా కల్పిస్తున్నారు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు తుప్ప ఆనంద్. ఒలంపిక్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు తన సొంత డబ్బులతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి రాబోవు క్రీడాకారులకు ప్రేరణ కలిగించారు.

**అన్నార్తులకు ఆపన్న హస్తం :**

ఆకలితో అలమటించే అన్నార్తులను ఆదుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు డాక్టర్ తుప్ప ఆనంద్. అభం శుభం తెలియని అభాగ్యులను ఆదుకునేందుకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్నారు. కనిపెంచిన తల్లిదండ్రులను అనాధాశ్రమాలకు తరలిస్తున్న వృద్ధులను అమ్మానాన్నలను కోల్పోయిన చిన్నారులను సాకడం అనాధాశ్రమాలకు కష్టతరం. అలాంటి సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అత్యంత ఆవశ్యకం. అందులో భాగంగా అనాధలకు దుస్తులు చలిని తట్టుకునే దుప్పట్లు పండ్లు వంటి ఆహార పదార్థాలను అందిస్తున్నారు.

**సామాజిక సేవలను గుర్తించి కేరళలో**

డాక్టర్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ అవార్డును 2021 లో మిజోరాం గవర్నర్ పిఎస్ శ్రీధరన్ పిళ్లై, విశ్రాంత మాజీ ఇస్రో చైర్మన్ డాక్టర్ జి.మాధవన్ నాయర్, కేరళ మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కె.ఎస్.శబరినాథన్ స్వహస్తాల మీదుగా బహూకరించారు.

**సమాజ సేవకు వచ్చిన గుర్తింపు పదవులు :**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ అడ్వైజర్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లీగల్ అండ్ యాంటీ క్వాకరీ జిల్లా సభ్యులు వంటి పదవులకు వన్నె తెస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిని నిర్వహిస్తూ సమాజ సేవను కూడా అదే స్థాయిలో కొనసాగిస్తుండడం విశేషం. ఇలాగే మునుముందు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టుటకు భగవత్ ఆశీస్సులు మెండుగా లభించాలని ఆకాంక్షిద్దాం.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా పారునంది జలపతి



శంకరపట్నం జనవరి 29 ప్రజాపాలన రిపోర్టర్: తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్ ఆధ్వర్యంలో ఆదివారము అంబేద్కర్ సంఘం తిమ్మాపూర్ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంచు లత శ్రీ ,నాయకులు సంగుపట్ల మల్లేశం, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శికుంభాల లత హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కృషి చేయాలని ప్రతి గ్రామంలో కమిటీ వేసి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియ అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ నూతన అధ్యక్షుడిగా పారునంది జలపతి, గౌరవ అధ్యక్షులుగా బొర్రా రవీందర్ ,గౌరవ సలహాదారులుగా దుర్గం రాయమల్లు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం అశోక్ ఉపాధ్యక్షులుగా తూర్పాటి అజయ్ ,తాళ్లపల్లి నందకిషోర్ కార్యదర్శులుగా తాటి పెల్లి సంపత్ కుమార్, కండె అజయ్ సంయుక్త కార్యదర్శులుగా ఆసంపల్లి అశోక్, కోశాధికారిగా గాజసాగర్ ,ప్రచార కార్యదర్శిగా అలువాల సంపత్, కార్యదర్శిలుగా సభ్యులు డప్పు తిరుపతి, ఎల్కపెల్లి లక్ష్మణ్ ,గోదారి కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం కోసం కృషి చేసిన కోయడ మురళిని జిల్లా సహాయ కార్యదర్శిగా,మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జిగా గంగిపల్లి సంపత్ ను నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనకం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్, శంకరపట్నం మండల అధ్యక్షులు గొట్టే అర్జున్, ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి,కిన్నెర అంజి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా - అభివృద్దే లక్ష్యంగా రసమయి



తిమ్మాపూర్ జనవరి 29 ప్రజాపాలన రిపోర్టర్ శంకరపట్నం :తొలిపొద్దు పర్యటనలో భాగంగా సోమవారము ఆయన వేకువ జాము నుండి గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మజిపల్లి, మాదాపూర్, గన్నేరువరం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామాలలో తమ ఇళ్ల ముందు ఎమ్మెల్యే రసమయన్న స్వాగతం అంటూ ముగ్గులు వేసి, మంగళ హారతులతో, పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలుకుతూ తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఏబంధం లేకపోయినా ఒక తొడబుట్టిన అన్నలాగా ఆదరించి, స్వయంగా నాపేరుతో ముగ్గులు వేసి, మంగళ హారథులతో నాకు స్వాగతం పలికిన మీకు జీవితాంతం రుణపడి ఉంటాను తల్లులారా అంటూ చెమర్చిన కళ్ళతో ఎమ్మెల్యే రసమయి రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి ఫలాలను, సంక్షేమ పథకాలను వివరించారుప్రజల హృదయాలలో దూసుకుపోతున్న మన ఎమ్మెల్యే రసమయన్న తొలిపొద్దు పర్యటనఇళ్ల ముందు ముగ్గులు, మంగళ హారతులతో రసమయన్నకు ఘనస్వాగతం పలికిన ఆడబిడ్డలుచెమర్చిన కళ్ళతో జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపిన రసమయిరాజకీయాలకు అతీతంగా, అభివృద్దే లక్ష్యంగా ప్రతిక్షణం ప్రజాసేవలో తరిస్తున్న , రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ కి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ రాజకేయాలకు అతీతంగా, అభివృద్దే లక్ష్యంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా ప్రతిపక్ష పార్టీలకు చెందిన గన్నేరువరం మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి మేన కోడలైన శ్వేతకు మంజూరైన కళ్యాణాలక్ష్మి చెక్కును సోమవారము గుండ్లపల్లిలో ఆమె ఇంటికి స్వయంగా వెళ్లి అందజేయడమే నిలువెత్తు నిదర్శనం, నేతలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్న చరిత్ర కేవలం కేసీఆర్ కే దక్కిందన్నారు.

## అప్పుల బాధతో వ్యవసాయ కూలీ ఆత్మహత్య



శంకరపట్నం జనవరి 28 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం చర్లపల్లికి చెందిన వ్యవసాయ కూలీ సమ్ము శ్రీనివాస్ (41)శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం స్థానికంగా వ్యవసాయం వ్యవసాయ కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న శ్రీనివాస్, గత రెండు మూడు సంవత్సరాలుగా పంట దిగుబడి రాక, ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసైన శ్రీనివాస్ శుక్రవారం కూలి పనికి వెళ్తానని చెప్పి, భార్య, కూతురు ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు వారు తెలిపారు. మృతుడి బార్య పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## డాక్టర్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సమస్త సౌజన్యంతో... ఔషాపూర్ లో ఆక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ చికిత్స, వైబ్రేషన్ చికిత్స, సుజోక్ చికిత్స శిబిరం..



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఔషపూర్ గ్రామంలో సాముహిక భవనంలో ఆదివారం డాక్టర్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సంస్థాన్ ద్వారా అక్యుప్రెషర్ మ్యాగ్నెటిక్ చికిత్స వైబ్రేషన్ చికిత్స సుజోక్ చికిత్స శిబిరం డాక్టర్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సమస్త సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షుడు రాష్ట్ర ఎంపీపీల పోరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ఒక్కసారి వంద రూపాయలతో పేరు నమోదు చేసుకున్న తర్వాత మొత్తం ఏడు రోజులు చికిత్స అందిస్తారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు చికిత్స చేస్తారు. గ్రామంలో ఉన్న ప్రజలకు మెడనొప్పి, తలనొప్పి, కీళ్ల నొప్పులు, రక్తపోటు, ఎసిడిటీ, మోకాలి నొప్పులు, నడుము నొప్పులు, ఆస్తమా, థైరాయిడ్, చెవి, ముక్కు సమస్యలు ఉన్నవారు ఏలాంటి మందులు లేకుండానే తగ్గుతాయి పేరు నమోదు చేసుకుని చికిత్స చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకిర్యాల ఎంపీటీసీ బసవయ్య, ఉపసర్పంచ్ ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు మల్లేష్, డి బి రవి నాయక్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు మచ్చేందర్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయక కార్యదర్శి రంజిత్ గుప్తా జన్మదిన వేడుకలు



కోరుట్ల, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవనంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయక కార్యదర్శి రంజిత్ గుప్తా జన్మదిన వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నయీమ్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తుపాకుల భజన్నాకార్యదర్శి దండవేని వెంకట్, కిసాన్ సెల్ అధ్యక్షుడు అమర్,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి సత్యనారాయణ,కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రీజ్వాన్,శశి నజ్జు ముజిబిత్ తదితరులున్నారు.


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| ఎన్.బందయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవెళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |


## హథ్ సే హాథ్ జోడో గోడపత్రికను ఆవిష్కరించిన మానవతారాయ్



తల్లాడ, జనవరి 29 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటారి మానవతారాయ్ ఫిబ్రవరి 6నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే హాథ్ సే హాథ జోడో అభియాన్ ( చేయి చేయి కలుపుదామ్ అభయాన్ని ఇద్దాం) అనే గడప గడప కు కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. పార్టీ మండల నాయకులు అనిల్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి చేసే హాథ్ సే హాథ్ జోడో పాద యాత్రలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలంతా పాల్గొని జయప్రదం చేయాలని మానవతారాయ్ ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.సత్తుపల్లి నియోజకవర్గం లో ఫిబ్రవరి 4 న ఉదయం 8 గంటలకి సత్తుపల్లి మండలం రామనగరం బూత్ నెంబర్ 225,226 నుండి సత్తుపల్లి నియోజకవర్గం లోని మొత్తం 286 భూతుల్లో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో సందేశ లేఖ ను మోసుకుంటూ గడప గడప కు హాథ్ హాథ్ జోడో కార్యక్రమాన్ని తాను లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు మానవతారాయ్ తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో రెండు రోజులపాటు హాథ్ హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఫిబ్రవరి 6 న ప్రారంభమయ్యే రేవంత్ రెడ్డి పాదయాత్ర కు సత్తుపల్లి నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు అడపా అనీల్ చౌదరి,తల్లాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా ఆదినారాయణ యాదవ్,ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ నాయక్,సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ, కొమ్మెపల్లి వార్డు మెంబర్ బాజి,కిన్నెర శ్రీనివాస్,శ్రీకాంత్,భరత్ బాబు,తేళ్ళపుట్ట లక్ష్మణరావు,తేళ్ళపుట్ట పుల్లారావు,నీళ్ళ సాగర్,విలాసాగరం వీరభద్రం ,తోట శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు ప్రారంభించిన ఎంపీపీ కృపేష్



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:రాయపోలు గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 30లక్షల రూపాయలతో సీసి రోడ్లు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డిఉప్పసర్పంచ్ బాలరాజ్ ఎంపిటిసి-1 అచ్చనశ్రీశైలం ,ఎంపిటిసి-2 గంగిరెడ్డి జ్యోతిభాస్కర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డ్ మెంబర్స్ శేఖర్, ఐలయ్య, రాము, అగమ్మ, రాధిక, ఇంద్ర, స్వప్న,సురేందర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి,ముత్తమ్మ,యాదమ్మ, సుజాత, పద్మ, , పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఈశ్వర్, కో అప్ షన్ మెంబర్లు సుధాకర్ గౌడ్,యాదయ్య గౌడ్ డైరెక్టర్లు యాదిరెడ్డి రాయపోలు బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలు గౌడ్, నవీన్ రెడ్డి, పొలాగోని అశోక్ గౌడ్, %ఎష్ట్ర%నరసింహ సంజీవ, నరసింహగౌడ్, జెట్టి నర్సింగ్ రావు , కృష్ణ సురేందర్ గ్రామపెద్దలు నాయకులు పాల్గొన్నారు,

## వికారాబాద్ జిల్లా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు



**టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా 2023 డైరీని ఆవిష్కరించిన విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**

వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం టీయూడబ్ల్యూజే-ఐజేయు వికారాబాద్ జిల్లా 2023 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని, దీనికి గాను జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టు సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. టియుడబ్ల్యూజే-ఐజేయు వికారాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ చారి, శ్రీధర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో జిల్లాలోని జర్నలిస్టుల తరఫున ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులలో రాయితీ కల్పించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డి.ఆనంద్, పి.చుక్కయ్య, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల కార్యవర్గ సమావేశం



చేవెళ్ల : (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా మండల అధ్యక్షులు లిఅగ్రపల్లి అశోక్‌లి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులు గా చేవెళ్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లిదేవర పాండురంగారెడ్డి,లి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డిలిఅనంతరం పాండురంగారెడ్డి. మాట్లాడుతూ :మాటలు కోటలు దాటుతున్నాయి కానీ అడుగులు గడప దాటట్లేదు అనే సామెత కెసీర్ పాలనకు సరిగ్గా సరిపోతుంది అని ఎద్దేవా చేశారు.రెండు సార్లు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఈ TRS పార్టీ దళితుల అభివృద్ధే లక్ష్యమని మాయ మాటలతో పబ్బం గడుపు తున్నదన్నారు. %ు=ా% పార్టీ దేనికి భిన్నంగా పాలన కొనసాగిస్తున్నదన్నారు..ఎనిమిదేళ్ల పాలనలో కనీసం 1000 మంది దళితులకు కూడా ఇండ్లు,భూమి ఇవ్వని ఈ TRS/BRS సిగ్గుతో తలదించుకోవలన్నారు.ఇకనైనా సోయికచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అర్హులైన దళితులందరికి ఇండ్లు,భూమి,దళితబంధు తక్షణమే ఇవ్వాలని %ు=ా% ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే కాలం లో నీకు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.అలాగే పార్టీ బలోపేతం కోసం ఏం చేయాలి ఏ విధంగా ముందుకు వెళ్లాలి అని వివరించారు..ఈ కార్యక్రమానికి చేవెళ్ల బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారి శేఖర్ రెడ్డి. బిజెపి మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి. బీజేవైఎం జాయింట్ సెక్రెటరీ బాల్ రెడ్డి.దళిత మోర్చా మండల కమిటీ సభ్యులు పాలమాకుల రవీందర్.కుమార్.వెంకటేష్.సాయి.రమేష్. అనిల్.నవీన్.రామకృష్ణ.మల్లేష్.ప్రభాకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి దశదినకర్మ



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : సూర్యాపేట జిల్లా మాధవాపురం గ్రామంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి దశదినకర్మకు పలువురు టిఆర్ఎస్ రాజకీయ ప్రతినిధులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చీమల దరి గ్రామ సర్పంచ్ నా సన్ పల్లి నరసింహారెడ్డి వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్ మోమిన్పేట్ పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి మోమిన్పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దబ్బని వెంకట్ మద్గుల్ చిట్టెంపల్లి కౌన్సిలర్ కుమ్మరపల్లి గోపాల్ ముదిరాజ్ మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటమర్పల్లి రాచయ్య శ్రీశైలం ఖదీర్ తదితర బి ఆర్ ఎస్ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## నిఖిల్ చౌదరికి నివాళులర్పించిన జడ్పీటీసీ ప్రమీల..



తల్లాడ, జనవరి 29 (ప్రజా పాలన న్యూస్):ఎమ్మెల్సీ, బీఅర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సోదరుడి కుమారుడు తాతా నిఖిల్ చౌదరి దశదిశ ఖర్మ ఆదివారం పిండిప్రోలు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కొద్దిసేపు మాట్లాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఅర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు ఉన్నారు.

## రాష్ట్రంలో ఎక్కడైనా 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నారా...: ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ ఎక్కడైనా సరఫరా చేస్తున్నారా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ నిర్ణీత వేళలు సరఫరా చేశామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొంది అన్నారు. యాదాద్రి నాలుగువేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ రాష్ట్రానికి గుదిబండగా మారనుందని అన్నారు. యాదాద్రి ప్లాంట్ తో రాష్ట్ర ప్రజలపై రు.40,000 కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యం కప్పిపుచ్చుకునేందుకు 300 యూనిట్ల కన్న తక్కువ వినియోగించుకున్న వారిపై ఏ సి డి చార్జీలు విధిస్తున్నారన్నారు. చరిత్రలో ఔరంగాజేబు జుట్టు పన్ను విధించారని, ప్రస్తుతం సీఎం కేసీఆర్ సామాన్యులపై ఎసిడి చార్జీలు విధిస్తున్నారని ఇది కేసీఆర్ పన్ను అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదనే నెపంతో సీఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల హక్కులను కాలరస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 110 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నప్పుడే తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించలేనప్పుడు ఇంకెప్పుడు రక్షిస్తారని సీఎం కెసిఆర్ ను నిలదీశారు. తెలంగాణ ప్రభుత్వం తన అసమర్థతను, వైఫల్యానికి కప్పి పుచుకునేందుకు నిరుపేదలపై ఏసీడీ చార్జీల పేరిట భారం మోపడాన్ని నిరసిస్తూ ఈనెల 31న జగిత్యాలలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టనున్నమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రజల ముందుకే వస్తున్నామన్న బంటి .... ప్రజల ఆదరణ శ్రీరామరక్ష



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :ప్రగతి నివేదిక యాత్ర చౌదర్పల్లి గ్రామాన్ని సందర్శించి అనేక సమస్యల పైన మహిళలతో బంటి మాట్లాడుతూ. గత ఎనిమిది సంవత్సర కాలంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోఅభివృద్ధి చేసినటువంటి పనులను తిలకిస్తూ పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళా కిట్టు వృద్ధాప్య పింఛన్ వికలాంగుల పింఛన్ యాదవులకు గొర్రెల పంపిణీ ముదిరాజులకు చేపల పంపిణీ రైతులకు రైతుబంధు రైతు భీమా దళితులకు దళిత బంధు మన గ్రామానికి దాదాపుగా 8 కోట్లు 60 లక్షల రూపాయలు అందించారు. మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆయన తెలిపారు చౌదరిపల్లి నుండి. నుండి ధర్మాన్నగూడెం బయల్దేరుతున్న సందర్భంలో మాజీ ఎమ్మెల్యే నాయిని అనంతరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగతి నివేదిక యాత్రలో యాచారం మండలం జడ్పిటిసి చిన్న లంజమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, ప్యాక్స్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి షమీం గడారి శీను, వార్డు మెంబర్స్, పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప శ్రీనివాస్, కొత్తపెల్లి ఎంపిటిసి సుమతమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్, జి ఐలయ్య, జి గణేష్, టి రాములు, ఎండి ముస్తఫా, మాజీ ఎంపీటీసీ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు రాజ్ నాయక్, ఓరుగంటి యాదయ్య, బంటి ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు,

## సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో ముఖ్యమైన వీడియో కాన్ఫరెన్స్ సమావేశము ఉన్నందున సోమవారం 30 తారీకున నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల ఆ ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని ఇట్టి విషయాన్ని గ్రహించాలని సూచించారు.

## పరిగి పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేస్తాం

**పరిగి పురపాలక సంఘం చైర్మన్ ముకుంద అశోక్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : పరిగి పురపాలక సంఘాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నామని పరిగి పురపాలక సంఘం చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిగి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయుటకు కృషి చేస్తామని అన్నారు. పరిగి పట్టణంలోని ఆర్ %డ% బి ఆఫీస్ నుండి దాసాంజనేయ హనుమాన్ టెంపుల్ వరకు గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు స్ట్రీట్ లైట్ ఏర్పాటు పనులను పరిశీలించామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు నూతన హంగులతో విద్యుత్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుతో రాత్రి వేళలో ఇబ్బందులు ఎదురు కావని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎదిరే కృష్ణ మునీర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్యం యువ నాయకులు దోమ శ్రీశైలం, చందు, ఇస్మాయిల్ ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు కేఎస్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం: కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : పరిగి నియోజకవర్గం పరిధిలోని దోమ మండలం, పీర్ల గుట్ట తండా నిరుపేద కుటుంబానికి చెందిన నేనావత్ రామ్ దాస్ ఆకస్మిక మరణించడంతో అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశామని కేసర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న పరిగి కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి సూచన మేరకు తన అనుచరులు మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. సామాజిక సేవా కార్యక్రమాలు ఏ లక్ష్యంగా కృషి చేస్తున్న పరిగి కేఎస్ఆర్ ట్రస్ట్ మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అజయ్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మోహన్, రాజు, సతీష్, యాదయ్య, రాములు, వెంకటయ్య గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బోగ శ్రావణికు మద్దతుగా జగిత్యాలలో సంఘీభావ సభ




జగిత్యాల, జనవరి 29 (ప్రజాపాలన ప్రతినిధి) : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వేధింపులతో వేగలేక పోతున్నానని ఆరోపిస్తూ తన పదవికి రాజీనామా చేసిన బోగ శ్రావణికు మద్దతుగా జగిత్యాలలో ఆదివారం సంఘీంభావ సభ ఏర్పాటు చేశారు. పట్టణంలోని అంగడి బజార్ లో ఏర్పాటు చేసిన ఈ సభకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పద్మశాలి రాష్ట్ర, జిల్లాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘాల నాయకులు తరలివచ్చారు. దొర అనే అహంకారంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. భోగ శ్రావణిపై వ్యవహరించిన తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భోగ శ్రావణి ని తిరిగి చైర్ పర్సన్ గా నియమిస్తూ మిగతా 2 సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. బీసీ మహిళ ఎదగడం చూసి ఓర్వలేక ప్రతి తప్పుకు తనని బాధ్యుల్ని చేశారని ఆరోపిస్తూ జగిత్యాల మున్సిపల్ చైర్?పర్సన్ పదవికి భోగ శ్రావణి ఇటీవల రాజీనామా చేశారు. పేరుకే తాను మున్సిపల్ చైర్మన్ నని పెత్తనమంతా ఎమ్మెల్యేనే చలాయించేవాడని శ్రావణి ఆరోపించారు. పార్టీ కోసం పనిచేస్తున్నా కక్షగట్టి ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ కవితను కలవకూడదని, కేటీఆర్ పేరు ప్రస్తావించకూడదని సంజయ్ కుమార్ హెచ్చరించారని శ్రావణి అన్నారు. ఎమ్మెల్యే నుంచి తమకు ఆపద ఉందన్న శ్రావణి తన కుటుంబానికి ఏమైనా జరిగితే అందుకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కారణమని చెప్పారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని కోరారు.

## మున్సిపాలిటీ ప్రజలందరూ సహకారంతో అభివృద్ధితో ముందుకెళ్తున్న మధిర జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్



మధిర రూరల్ జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ ప్రజలందరూ సహకారంతో అభివృద్ధిలో ముందుకెళ్తున్నాం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నే మధిర పట్టణ అభివృద్ధి. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.30 కోట్ల రూపాయలు కేటాయించిన కేసీఆర్ గారికి ప్రజలంతా మద్దతుగా నిలవాలి ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టాలని గుడ్ మార్నింగ్ మధిర చేపట్టాం. మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నిలుపుతాం. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ట్యాంక్ బండ్ సహా 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, సెంట్రల్ డివైడర్ లైటింగ్ తో పాటుగా పట్టణ సుందరికరణ చేశాం. ఎన్నికల సమయంలో వచ్చి మాయ మాటలు చెప్పే వారికి తగిన గుణపాఠం చెప్పి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించండి. మున్సిపాలిటీలో పలు వార్డుల్లో మూడో వార్డు అంబర్ పేట ప్రజాప్రతినిధులకు కలిసి జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజు వార్డుల్లో ఉన్న సమస్యలపై ఉదయాన్నే ప్రజాప్రతినిధులతో కలిసి వాకింగ్ చేస్తూ ప్రజల సమస్యలపై తెలుసుకుంటూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నే మధిర పట్టణ అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్, బీ.ఆర్.ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు ఆదివారం నాడు మధిర పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు అందులో భాగంగా పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత మరియు వార్డు కౌన్సిలర్ల తో కలసి మార్నింగ్ వాక్ చేస్తూ వార్డులు మొత్తం కలియ తిరిగారు. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల తో చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అందరు సహకారంతో కెసిఆర్ కేటీఆర్ మంత్రి పువ్వాడ అజయ్ నామ నాగేశ్వరావు రాజ్యసభ సభ్యులు అందరు సహకారంతో మున్సిపాలిటీకి అభివృద్ధిలో తీసుకొని నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి వెంకటేశ్వర శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ కోటేశ్వరావు బి వి ఆర్ సుధాకర్ కమిషనర్ రమాదేవి పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## అయ్యా మా గోడు వినండి.. గ్రామ సర్పంచులు ఆవేదన



మధిర రూరల్ జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో సర్పంచ్ సైదుల్లాపురం గ్రామం చిట్టిబాబు గ్రామ సర్పంచుల ఆవేదనతో తెలంగాణ ఏర్పడిన ఇన్ని సంవత్సరాలు అవుతున్న బాగుపడని అన్నదాత బతుకులుకనీసం ఆరు గంటలు కరెంటు ఇవ్వలేని ప్రభుత్వందేశంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పైనుస్తుందని చెబుతున్న నాయకులు రైతుల గోషా పట్టించుకునేవారు లేరారైతుల సమస్యలను పరిష్కరించబోతే ఉద్యమాలకు సిద్ధమంటున్న అన్నదాతలుసైదల్లిపురం సర్పంచ్ చిట్టిబాబుతెలంగాణ ఏర్పడి 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తెలంగాణాలో అన్నదాత జీవితాలను బాగు చేయని ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందని సైదల్లిపురం సర్పంచ్ చిట్టిబాబు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్నదాతకు స్వచ్ఛమైన 24 గంటల ఉచిత కరెంటు అందజేస్తామని వాగ్దానాలు చేసినప్పటికీ కనీసం 6 గంటలు కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి రైతులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి పరిస్థితులతో అన్నదాత పంట పండించడం చాలా కష్టపరంగా మారిందని పంటకు నీరు అందక పంట నాశనం అయిపోతుందని కన్నదాత కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితులు తెలంగాణలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా వాగ్దానాలు ఆపి చేసిన వాగ్దానాలు అమ్ములు చేయాలని అన్నారు. కరెంటు విషయమై గ్రామ రైతులు సంబంధిత అధికారులకు చరవాణిలో సంప్రదించగా మాకే తెలియని విషయం మీకు ఎలా చెప్తాము మాకు తెలిస్తే చెప్తాము అని హాస్యాస్పదంగా చెప్పడం పాలకుల పనితీరు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్నలు మిరప తోటలు ఎండిపోతున్నాయి తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే కరెంటు బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చే విధంగా ఇవ్వటం లేదని ఘనంగా చెప్పుకుంటున్నారు కానీ ప్రస్తుతం 24 గంటలు పక్కనపెట్టి కనీసం ఆరు గంటలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది రైతు లు 24 గంటలు త్రీఫేస్ ఉంటుందని దానిమీద ఆధారపడి పంటలు వేసి నీళ్లు లేక కరెంటు రాక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది కావున ఇకనైనా ప్రజాప్రతినిధులు మేల్కొని రోజుకి రాత్రిపూట ఇవ్వకపోయినా పర్వాలేదు పగటిపూట 12 గంటలు ఇవ్వాలని రైతులందరూ కోరుకుంటున్నారు లేకపోతే ఇదే పరిస్థితి ఉంటే త్వరలో కరెంటు సబ్ స్టేషన్ ముందు రైతులు అందరూ వచ్చి ధర్నా చేసి రాస్తారోకోలు చేయాల్సి వస్తుంది.


## సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి కలకోట రైతు

**ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరు కానున్న రైతు దశరథ రావు**



బోనకల్, జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం జరుగనున్న సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీలో కలకోట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పైడిపల్లి దశరథ రావుకి ఆహ్వానం అందింది. వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో వరి సాగులో ఎన్నో వినూత్న ప్రయోగాలు చేసి విజయం సాధించారు. ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్ సైతం ఆయన్ను స్వయంగా పిలిపించుకొని తాను చేసిన సాగు విధానాలను తెలుసుకున్నారు. సోమవారం జరగబోయే ఎస్ఏసీ సమావేశంలో నేరుగా వెదజల్లే వరిసాగు చేయడంలో ఆయన అనుభవాలను రైతులతో శాస్త్రవేత్తలతో పంచుకోనున్నారు. వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పనిచేస్తున్నప్పుడు దశరథ రావు గురించి తెలిసిన శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున్‌రావు ఎస్ఏసీ సమావేశానికి ఆహ్వానించారు. గతంలోనూ నేరుగా వరిని వెదజల్లి సాగు చేసే విధానం గురించి రశరథ రావు ద్వారా తెలుసుకున్న రైతు తోటపల్లి జాషువా తెలంగాణ సోనా రకంతో అధిక దిగుబడులు సాధించారు. అప్పటికే ఆ విధమైన వరిసాగులో విజయం సాధించిన దశరథ రావు సాగు విధానాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్‘వరి నాటులో నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా వరిపంట సాగుచేస్తే ఎకరానికి రెండు క్వింటాళ్లు దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నదని, ఇదే పద్ధతిలో పంట పండిస్తే తెలంగాణ రైతాంగానికి సుమారు రూ.10వేల కోట్లపైనే పెట్టుబడి ఆదా అవుతుందని, 29, మే, 2021న వ్యవసాయశాఖపై జరిపిన ఉన్నతస్థాయి సమీక్షలో చెప్పారు. అంతటి ఘనత వహించిన దశరథ రావు మరిన్ని విజయాలు అందుకోవాలని బోనకల్ మండల రైతాంగం కోరుకుంటున్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంరైతులను ఆదుకునే పద్ధతి ఇదేనా తెలుగుదేశం పార్టీ



మధిర జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపల్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథ మాట్లాడుతూ పేరుకు గొప్ప చేసేది శూన్యం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని అన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వం కనీసం 10 గంటలు కరెంటు ఇవ్వటం లేదని ఆ ఇచ్చే కరెంటు లో కూడా గంటకొకసారి కటింగ్ చేసి ఇస్తున్నారని రాత్రులు రెండు మూడు గంటలకి త్రీఫేస్ ఇస్తున్నారని అందువల్ల రైతులు ఇబ్బందులు పడటమే కాకుండా పంటలు ఎండిపోతున్నాయి యని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ఏ సి డి పేరుతో వినియోగదారి నుండి నిలువుద్యోపిడి చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని డ్యాములన్ని నిండుకుండలా ఉన్న సాగర్ జలాలు వారబంది పద్ధతి వలన చివరి భూములకు నీళ్లు అందక పంటలు ఎండిపోయి రైతుల నష్టపోతున్నారు అని చివరి భూములకు నీళ్లు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ వెంటనే అమలు పరచాలని, మిర్చి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాది హనుమంతరావు శివాజీ నాగేశ్వరావు పుల్లారావు వెంకటేశ్వర కోటి వార్డ్ కౌన్సిలర్ పాల్గొన్నారు

## బ్రాహ్మణ పరిషత్ నూతన భావన ప్రారంభోత్సవంలోశ్రీమతి మల్లు నందిని



మధిర జనవరి 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శివాలయం దేవాలయం వద్ద నూతనంగా నిర్మించిన బ్రాహ్మణ పరిషత్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పాల్గొన్న శాసనసభ్యులు లిశ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిశ్రీమతి మల్లు నందిని విక్రమార్క. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలంటే మీరు దేవాలయంలో చేసే పూజలు చాలా ఆదర్శమని అందువలనే దేశం మరియు ప్రజలు సురక్షితంగా ఉన్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్తు అధ్యక్షులు లివేమవరపు వెంకటేశ్వర శర్మగారులి. మాజీ మార్కెట్ లిచైర్మన్ రంగా హనుమంతరావు మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబులి మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు డివిజన్ నాయకులు ఆదిమూలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేవాసదనంలో బియ్యం కందిపప్పు వితరణ



మధిర జనవరి 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ వసంతమ్మ సేవా సదనం లో బియ్యం కందిపప్పు వితరణలిమధిర పట్టణ వాస్తవ్యులు లిబెజవాడ రామ్ భరత్‌లి తండ్రిబెజవాడ భర్తృహరిలి జ్ఞాపకార్థం సందర్భంగా డాక్టర్ వసంతమ్మ సేవాసదనం మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల్లో బియ్యం కందిపప్పు ఇచ్చారులిఈ సందర్భంగా సేవాసదనం డైరెక్టర్ డాక్టర్ కె. షీలారామ్ బెజవాడ రామ్ భరత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేణు పాల్గొన్నారు .

## మార్నింగ్ వాక్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధి తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోనీ సూర్య సాయి నగర్, గంగిరెడ్డి నగర్, శ్రీరామ్ నగర్ కాలనీ, జన చైతన్య కాలనీ, వింటేజ్ హౌమ్స్ లలో మార్నింగ్ వాక్ ప్రారంభించిన ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు, స్థానిక సమస్యలపై కాలనీవాసుల వినతులు స్వీకరించి పరిష్కార దిశగా సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బారాస నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , డిసిసిబి వైస్ ఛైర్మెన్ కొత్త కురుమ సత్తయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కీర్తన విజయానంద రెడ్డి, భాగ్యమ్మ ధనరాజ్, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు అవగాహన

**వికారాబాద్ లర్నింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ చిన్న సోమన్న**



వికారాబాద్ బ్యూరో 29 జనవరి ప్రజా పాలన : శ్రీ అనంత పద్మనాభ కళాశాల మేనేజ్ మెంట్ సౌజన్యంతో ఆదివారం వికారాబాద్ లోని శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించామని వికారాబాద్ లర్నింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ చిన్న సోమన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక క్లాస్ తో పాటు సెంటర్ లో గల కౌన్సిలర్ లు పాల్గొని విద్యార్థులకు భవిషత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించామని స్పష్టం చేశారు. లర్నింగ్ సెంటర్లో గాని, ఓపెన్ యూనివర్సిటీ లో గాని విద్యార్థులకు ఎదురయ్యే అంశాలపై సమావేశంలో చర్చించామని వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులకు కౌన్సిలర్ లకు మధ్య మంచి పరిచయాలు పెంచడం సమావేశం ఉద్దేశ్యం అని అన్నారు. ప్రస్తుతం 2023-24 సంవత్సరంలో ఓపెన్ యూనివర్సిటీ వారు న్యాక్ వారి అనుమతి పొందే నిమిత్తం మార్చి నెలలో సందర్శించనున్నారని చెప్పారు. విద్యార్థుల అభిప్రాయాలకు ప్రముఖ పాత్ర ఉంటుందని వారి మేలే మా లక్ష్యంగా వారితో ముచ్చటించామన్నారు. విద్యార్థులు ట్యూషన్ ఫీజు బకాయిలు చెల్లించకుంటే వచ్చే నెల 6 వ తేదీ వరకు చెల్లించవచ్చని సూచించారు. ఈ సమావేశం లో కళాశాల ప్రినిపాల్ డాక్టర్ జె. మందారిక, డైరెక్టర్ జి. అంజయ్య, కౌన్సిలర్లు పి. నాగరాజు, బి. కృష్ణయ్య ఇతరులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధమాకా డైరెక్టర్ కు మెగా ఆఫర్!



మాస్ మహారాజా రవితేజతో ఇటీవల ధమాకా అనే సినిమా డైరెక్టర్ చేసిన త్రినాధరావు నక్కిన బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్నాడు. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద దాదాపు 100 కోట్లకు పైగా కలెక్షన్స్ అందుకున్నట్లుగా తెలియజేసిన విషయం తెలిసిందే. వరుస ఫ్లాపులతో ఉన్న రవితేజ ధమాకా సినిమాతోనే మళ్ళీ ఫామ్ లోకి వచ్చాడు. అంతే కాకుండా ఆ సినిమాతోనే అతను కెరీర్ లోనే అత్యధిక స్థాయిలో బాక్సాఫీస్ కలెక్షన్స్ అందుకోవడం కూడా విశేషం. ఇక ధమాకా డైరెక్టర్ పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మారుమ్రోగుతోంది. ఇంతకుముందు కూడా అతను సక్సెస్ లు అందుకున్నాడు. కానీ అవి పూర్తిస్థాయిలో అతని కెరీర్ రేంజ్ ను మాత్రం పెంచలేకపోయాయి. అయితే ఇప్పుడు ధమాకా సినిమాతో మాత్రం త్రినాధరావు తన రేంజ్ ను పెంచుకునే విధంగా స్టార్ హీరోలతో సినిమాలు చేయాలని అడుగులు వేస్తున్నాడు. ఈ క్రమంలో అతను ప్రయత్నాలు చేస్తుండగానే మెగాస్టార్ చిరంజీవి అతనికి ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మంచి కథ ఉంటే రెడీ చేసుకోవాలి అని ఆఫర్ ఇచ్చారట. ఇక త్రినాధరావు ఫుల్ స్క్రిప్ట్ రెడీ చేసుకుని మెగాస్టార్ దగ్గరికి వెళ్లి ఒప్పిస్తేనే ఈ ప్రాజెక్టు అయితే సెట్స్ పైకి వస్తుంది అని చెప్పవచ్చు. అలాగే మరొకవైపు త్రినాధరావు గతంలో అల్లు అర్జున్తో కూడా ఒక సినిమా చేయాలని అనుకున్నాడు. ఇక ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవితో సక్సెస్ అందుకుంటే కనుక అతను మరో రేంజ్ కు వెళ్లే అవకాశం ఉంటుంది. ఇక మెగాస్టార్ చిరంజీవితో చేయబోయే ప్రాజెక్టును డివివి.దానయ్య నిర్మించే అవకాశం ఉన్నట్లు కూడా ఒక టాక్ అయితే వినిపిస్తోంది. ఎందుకంటే ఈ నిర్మాత చాలా రోజులుగా మెగాస్టార్ తో సినిమా చేయాలి అని ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఆయన పవన్ కళ్యాణ్ తో కూడా ఒక సినిమా రెడీ చేస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టులో నాగచైతన్య సినిమా కూడా ఉంది. ఇక మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ సినిమా తర్వాత త్రినాధరావు నక్కిన స్క్రిప్ట్ రెడీ అయితే మాత్రం అప్పుడే ఆ ప్రాజెక్టు మొదలయ్యే అవకాశం ఉంటుంది.

## రవితేజ రావణాసుర కోసం ఉక్రెయిన్ టీమ్..




మాస్ మహారాజా రవితేజ హీరోగా సుధీర్వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం రావణాసుర. హీరోస్ డోన్ట్ ఎగ్జిస్ట్ అనేది ఉపశీర్షిక. ఈ సినిమా.. మెగాస్టార్ చిరంజీవి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా ఇటీవలే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఐక రవితేజ బర్త్ డే సందర్భంగా సినిమాకు సంబంధించి ఓ చిన్న టీజర్ను విడుదల చేసింది టీమ్. ఆ టీజర్ మంచి రెస్పాన్స్ను దక్కించుకుంది. ఇందులో మర్డర్స్ చేసినట్టు అమ్మాయిలని బలవంతం పెట్టినట్టు కొన్ని షాట్స్ చూపించారు. ఆ తర్వాత ఇందులో రవితేజ నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ తో పాటు లాయర్ గా మరో పాత్ర కూడా పోషిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో సినిమాపై మరింత భారీ అంచనాలు పెరిగాయి. అయితే తాజాగా మరో కొత్త విషయాన్ని ప్రకటించారు మేకర్స్. ఏంటంటే ఈ సినిమాలో ఉక్రెయిన్ బేస్డ్ శాంతి పీపుల్ అనే ఓ మ్యూజిక్ బ్యాండ్ ఓ స్పెషల్ పాట పాడింది. వేద మంత్రాలతో ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ ఉండేలాగా ఈ పాటను రూపొందించడం విశేషం. మరో విశేషమేమిటంటే.. శాంతి పీపుల్ బ్యాండ్ టాలీవుడ్ మూవీ కోసం పనిచేయడం ఇదే తొలిసారి.

## తమిళ వాళ్ళు అలా.. తెలుగోళ్ళు ఇలా: సందీప్ కిషన్



యువ హీరో సందీప్ కిషన్ సినిమా ఇండస్ట్రీ లోకి వచ్చి చాలా కాలం అయింది. అయితే అతను మొదట్లో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకున్నాడు. ప్రతీసారి కూడా కంటెంట్ లేదా కామెడీ వర్కౌట్ అయితేనే అతనికి సక్సెస్ వచ్చింది. కానీ ఎప్పుడూ కూడా డిఫరెంట్ గా ట్రై చేస్తే మాత్రం సక్సెస్ అందుకోలేకపోయాడు. ఈ హీరో ప్రతి ఏడాది రెండు లేదా మూడు సినిమాలు చేస్తూనే ఉన్నాడు. కానీ ఇంకా అతని రేంజ్ ను పెంచే సినిమాలు మాత్రం పడటం లేదు. వీలైనంతవరకు మంచి కంటెంట్ ఉన్న సినిమాలను డిఫరెంట్ ప్రయోగాలను చేయాలని అనుకుంటున్నాడు. ఇక ఇప్పుడు అతని నుంచి వస్తున్న మొదటి పాన్ ఇండియా మూవీ మైకల్. ఈ సినిమాపై ఓ వర్గం ప్రేక్షకులలో పాజిటివ్ వైబ్రేషన్స్ ఉన్నాయి. ఇప్పటికే ట్రైలర్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. విజయ్ సేతుపతి లాంటి స్టార్ కూడా ఇందులో ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్లో యువ హీరో సందీప్ కిషన్ ప్రమోషన్స్ విషయంలో ఊహించని విధంగా ఒక వివరణ ఇచ్చాడు. పాన్ ఇండియా సినిమాను కూడా వివిధ భాషల్లో స్ట్రైట్ మూవీ అని చెప్పినా కూడా బేధాలు చూపిస్తారు. తమిళంలో అయితే ఇంకా డబ్బింగ్ అనే ముద్ర మారలేదు. కానీ తెలుగు ఆడియోన్స్ మాత్రం ఆ విషయంలో పెద్దగా అనుమానాలు పెట్టుకోకుండా సినిమాను చూస్తారు. ఎంతగా ట్రై చేసినా కూడా ఈ డిఫరెన్స్ అనేది ఎవరు కూడా మార్చలేకపోతున్నారు అనే విధంగా సందీప్ కిషన్ ఒక వివరణ అయితే ఇచ్చే ప్రయత్నం చేశాడు. ఇక మైకల్ సినిమా మాత్రం తప్పకుండా ఒక జెన్యూన్ అటెంప్ట్ అని.. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా ఉంటుంది అని బడ్జెట్ విషయంలో అలాగే కంటెంట్ విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తరికెక్కించినట్లుగా చెప్పాడు. ఆడియన్స్ టైం అనేది చాలా వాల్యూ తో కూడుకున్నది అని మైకల్ సినిమా చూసినప్పుడు తప్పకుండా ఆడియన్స్ ఎంటర్టైన్ అవుతారు అని సందీప్ కిషన్ దీమా వ్యక్తం చేశాడు. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 3వ తేదీన విడుదల కాబోతోంది. మరి బాక్స్ ఆఫీస్ వద్ద ఈసారైనా సందీప్ కిషన్ సరైన సక్సెస్ అందుకుంటాడో లేదో

## నేను లోకల్ సీక్వెల్ తీసేంత దమ్ముందా?



నాని కెరియర్ లో వచ్చిన హిట్ మూవీలలో నేను లోకల్ కూడా ఒకటి. పెద్దగా కథ లేకపోయిన కూడా నేచురల్ స్టార్ నాని పెర్ఫార్మెన్స్ తో పాటు ఎంటర్టైన్మెంట్ కథలో భాగంగా ఉండటంతో ఆరంభంలో ఎవరేజ్ టాక్ తెచ్చుకున్న కూడా తరువాత యూత్ కి భాగా కనెక్ట్ అయ్యింది. దీంతో సినిమాకి డీసెంట్ కలెక్షన్స్ వచ్చాయి. కీర్తి సురేష్ ఈ సినిమాలో నానికి జోడీగా నటించిన సంగతి తెలిసిందే. అప్పటికే అలాంటి రొటీన్ కథలని ప్రేక్షకులు చూసిన కూడా నానిని పనిపాట లేకుండా బేవార్స్ గా తిరిగే కుర్రాడి పాత్రలో దర్శకుడు చూపించడం. ఆ పాత్రలో మనలో ఒకడి తరహాలో నాని పెర్ఫార్మెన్స్ తో మెప్పించడంతో నేను లోకల్ సినిమాకి గ్రాండ్ లుక్ వచ్చింది. అయితే ఆ సమయంలోనే ఈ మూవీ పట్ల క్రిటిక్స్ పెదవి విరిచారు. ఈ సినిమా త్రినాధ్ రావు నక్కిన దర్శకత్వంలో వచ్చింది. అలాగే ప్రసన్న కుమార్ కథ అందించిన సంగతి తెలిసిందే. ఈ మూవీతో వీరిద్దరి కాంబినేషన్ లో మంచి ఫేమ్ వచ్చింది. ఇదిలా ఉంటే వీరిద్దరూ తాజాగా మాస్ మహారాజ్ రవితేజతో ధమాకా అనే సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. ఈ సినిమా ఏకంగా వంద కోట్లకి పైగా గ్రాస్ కలెక్ట్ చేసి రికార్డులు క్రియేట్ చేసింది. రవితేజ కెరియర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. అయితే ఈ మూవీలో కూడా చెప్పుకోవడానికి పెద్దగా కథ లేదు. కాని ఎంటర్టైన్మెంట్ ని మిక్స్ చేసి పెట్టడంతో ఆడియన్స్ ని భాగా కనెక్ట్ అయ్యింది. ఇదిలా ఉంటే ఈ మూవీ హిట్ తో జోరు మీద ఉన్న దర్శకుడు త్రినాధ్ రావు నక్కిన తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కెరియర్ లో వచ్చిన హిట్ సినిమాలలో నేను లోకల్ మూవీకి సీక్వెల్ చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నట్లు తెలిపాడు. ఆ మూవీలో హీరో క్యారెక్టరైజేషన్ ప్రతి ఒక్కరికి భాగా కనెక్ట్ అయ్యిందని అందుకే ఛాన్స్ దొరికితే నేను లోకల్ సీక్వెల్ తీస్తానని తన మనసులో మాట బయటబెట్టారు. అయితే నేను లోకల్ సినిమాలో సీక్వెల్ తీసేంత కథ ఏముంది అంటూ ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అసలు ఆ సినిమా హిట్ కావడమే పెద్ద లక్ అయితే దానికి ఇప్పుడు సీక్వెల్ అంటే ఎలా ఉంటుందో కదా అని పోస్టులు పెడుతున్నారు. ఏది ఏమైనా సీక్వెల్ తీసేంత దమ్ము ఒక కథలో ఉంది అనుకుంటే దానిపైన దృష్టిపెట్టవచ్చు. కాని ఒక మామూలు కమర్షియల్ సినిమాకి సీక్వెల్ చేయాలంటే మాత్రం కచ్చితంగా చాలా వర్క్ చేయాల్సిన అవసరం ఉంటుందని చెప్పాలి.

## పఠాన్ పెను సంచలనం.. అప్పుడే రూ. 500 కోట్లకు..



బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ నటించిన పఠాన్ చిత్రం బాలీవుడ్కి మళ్ళీ పూర్వ వైభవం తీసుకువస్తోంది. ఆయన గ్లామరస్ బ్యూటి దీపిక పదుకొణెతో కలిసి నాలుగోసారి జంటగా నటించిన చిత్రమే పఠాన్. యాక్షన్ చిత్రాలకు పేరొందిన సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ మూవీ రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల అయింది. విడుదలైన తొలి రోజు నుంచే భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం మూడు రోజుల్లో రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ అందుకొని సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో అభిమానులతో పాటు సినీ విశ్లేషకులు షాక్ అవుతున్నారు. బాద్షా తన స్టామినా మరోసారి నిరూపించారని అంటున్నారు. విడుదల ముందు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వివాదాలను ఎదుర్కొన్నా ఈ చిత్రం.. ఇప్పుడు వారి నోళ్లను మూయించిందని పేర్కొంటున్నారు. తమ కలెక్షన్లతో వారికి మైండ్ బ్లాంక్ అయ్యేలా చేసిందని అంటున్నారు. ఇక పోతే తొలి రోజు మతిపోగొట్టే ఓపెనింగ్స్ కలెక్షన్ను అందుకున్న ఈ మూవీ.. నాలుగు రోజులు పూర్తయ్యే సరికి శనివారం నాటికి అంతకుమించిన రేంజ్లో వసూళ్లను సాధించింది. వరల్డ్ వైడ్గా దాదాపు రూ. 214 కోట్లు వరకూ నెట్ అలాగే రూ. 417 గ్రాస్ కలెక్ట్ చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఒక్క నాలుగో రోజే ఈ చిత్రానికి ఓవరాల్గా రూ. 104 కోట్లు గ్రాస్ రూ. 53 కోట్లు నెట్ వచ్చినట్లు తెలిసింది. తద్వారా ఎన్నో రికార్డులను ఈ మూవీ బద్దలు కొట్టేసింది. ఈ క్రమంలోనే 'కేజీఎఫ్ 2' పేరిట ఉన్న ఐదు రోజులు 'బాహుబలి 2' పేరిట ఉన్న ఆరు రోజులు రికార్డులను బ్రేక్ చేసింది. ఇక ఆదివారం హాలిడే కావడం వల్ల.. ఈరోజు కూడా మరో 100 కోట్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంటే ఐదు రోజుల్లోనే రూ. 500కోట్లు వస్తాయని చెబుతున్నారు. కాగా స్పై యాక్షన్ థ్రిల్లర్గా రూపొందిన ఈ సినిమాలో ఇండియన్ రా ఏజెంట్ గా షారుక్ ఖాన్ అదరగొట్టేశారు. దీపికా పదుకొణె హీరోయిన్. జాన్ అబ్రహం కీలక పాత్ర పోషించగా.. సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరిశారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు.

## రీమేక్ లో పవన్ కూతురిగా.. స్టార్ హీరో డాటర్?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ దర్శకత్వంలో చేయబోయే హరిహర వీరమల్లు సినిమా కంప్లీట్ అయిన తర్వాత హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాని స్టార్ట్ చేస్తాడనే సంగతి అందరికి తెలిసిందే. ఈ మూవీ కోలీవుడ్ హిట్ మూవీ తెరికి అఫీషియల్ రీమేక్ అనే విషయంపై ఇప్పటికే క్లారిటీ వచ్చింది. అయితే రీమేక్ కింగ్ గా మంచి పేరున్న హరీష్ శంకర్ తెరి స్టోరీ లైన్ మాత్రమే తీసుకొని స్క్రీన్ ప్లేని పూర్తిగా పవర్ స్టార్ ఇమేజ్ ని తగ్గట్లు మార్చేశారు. రైటర్ కమ్ డైరెక్టర్ దశరథ్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ లో భాగం అయ్యారు. ఇదిలా ఉంటే ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తెరి మూవీ పోలీసోడు టైటిల్ తో దిల్ రాజు తెలుగులో డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు. మరి తెలుగులో కూడా వచ్చిన సినిమాని మళ్ళీ రీమేక్ చేయడంపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో విజయ్ కి కూతురుగా మీనా కుమార్తె నటించింది. ఆమె పాత్ర సినిమాలో చాలా కీలకంగా ఉంటుంది. విజయ్ సమంత కూతురుగా ఆమె కనిపిస్తుంది. ఆమె క్యారెక్టర్ నుంచి ఫ్లాష్ బ్యాక్ కూడా స్టార్ట్ అవుతుంది. ఇదిలా ఉంటే ఉస్తాద్ లో పవన్ కళ్యాణ్ కి కూతురుగా ఎవరు ఇప్పుడు నటిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. అయితే బన్నీ కూతురు అర్హ ఇప్పటికే శాకుంతలం సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉస్తాద్ మూవీ కోసం బన్నీ కూతురుని ఒరిజినల్ కాన్సెప్ట్ ప్రకారం ఉన్న హీరో కూతురు పాత్ర కోసం తీసుకోవాలని హరీష్ శంకర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే బన్నీ నుంచి కన్ఫర్మేషన్ కూడా తీసుకోవడం జరిగిందని టాక్. అర్హ ఉస్తాద్ భగత్ సింగ్ లో నటిస్తే మాత్రం కచ్చితంగా ఆమె పైన ప్రత్యేకంగా ఫోకస్ పడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి ఆ మాత్రం కోసం అర్హని ఫైనల్ చేస్తారా లేదంటే ఇంకెవరినైనా ట్రై చేస్తారా అనేది వేచి చూడాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB — PAY BACK TO SOCIETY | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989